www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

సోమవారం
1 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 4 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

### సెప్టెంబర్‌లో సెలవులున్నాయా? ట్రేడింగ్ ఆగుతుందా?

వినాయక చవితితో ఆగస్టు నెలాఖరులో ప్రారంభమైన పండుగ సీజన్ సెప్టెంబర్, అక్టోబర్ వరకు కొనసాగనుంది. ఈ నేపథ్యంలో చాలా మంది ఇన్వెస్టర్లు తదుపరి స్టాక్ మార్కెట్ సెలవుల గురించి ఆలోచిస్తున్నారు. సెప్టెంబర్ నెలలో ఏమైనా సెలవులు ఉన్నాయా.. ఎన్ని రోజులు ట్రేడింగ్ అందుబాటులో ఉంటుంది? అన్న సందేహాలుంటే ఈ కథనంలో తెలుసుకోండి. గణేష్ చతుర్థి సందర్భంగా ఆగస్టు 27 బుధవారం స్టాక్ మార్కెట్‌కు సెలవు వచ్చింది. తదుపరి మార్కెట్ సెలవు సెప్టెంబర్ లో కాకుండా అక్టోబర్ లో వస్తుందని ఇన్వెస్టర్లు గమనించాలి.



## కాంగ్రెస్ ప్రభుత్వానిది అంతా పొలిటికల్ డ్రామా

- కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధిస్తోంది
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సవాల్
- కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలకు నిజాలు తెలియాలని
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ప్రతి అక్షరానికి సమాధానం ఇస్తా
- రేవంత్ ప్రభుత్వం నడుపుతున్నారా..?, సర్కస్ కంపెనీ నడుపుతున్నారా..?

# చర్చను తప్పుదోవ పట్టించొద్దు



- సీబీఐ కావాలా..? సీబీసీఐడీ కావాలా..?
- ఏ విచారణ కావాలో తేల్చుకోండి
- హరీష్ రావు తప్పు చేశారని కమిషన్ చెప్పింది: ముఖ్యమంత్రి రేవంత్
- 'హరీష్ రావు తప్పు చేశారని కాళేశ్వరం కమిషన్ చెప్పింది
- వాస్తవాలు బయటపెట్టారు కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు

హైదరాబాద్

కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై తెలంగాణ అసెంబ్లీలో వాడివేడి చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఆ పార్టీ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కీలక నేత హరీష్ రావు అసంపూర్తి - మిగతా3లో

## చర్యలన్నీ అప్పుడే..

- కాళేశ్వరంపై మంత్రి ఉత్తమ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- 'కాళేశ్వరం రిపోర్టుపై సాయంత్రం చర్చ జరుగుతుంది
- కాళేశ్వరం కమిషన్ రిపోర్టును హౌస్‌లో ఫ్లోర్ లీడర్లకు హార్డ్ కాపీ ఇచ్చాం
- మెంబర్స్ అందరికీ సాఫ్ట్ కాపీనే ఇచ్చాం
- సభలో సాయంత్రం చర్చ ఉంటుంది
- ఎంత ఆలస్యం అయినా ఈ రోజు సభలో కాళేశ్వరంపై సంపూర్ణ చర్చ జరుగుతుంది.

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరుగుతోంది. పంచాయతీరాజ్, మున్సిపల్ బిల్లుల సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. మరోవైపు.. కాళేశ్వరం రిపోర్టుపై ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు చర్చ జరుగుతుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'కాళేశ్వరం రిపోర్టుపై - మిగతా3లో





## భారత్‌ను టార్గెట్ చేయండి.. యూరప్ దేశాలను కోరిన అమెరికా..!

- ప్రస్తుతం భారత దిగుమతులపై అమెరికాలో 50 శాతం టారిఫ్‌లు అమలులో ఉన్నాయి.
- తమలాగే భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని యూరప్ దేశాలను వైట్‌హౌస్ కోరినట్లు సమాచారం.
- మాస్కో నుంచి చమురు కొనుగోలు చేయడం ఆపకపోతే అమెరికా మాదిరిగానే భారత్‌పై సుంకాలను పెంచాలని ట్రంప్

## జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు!

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం మోగింది
- ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం
- ఎన్నికలు నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ జారీ



హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సమరశంఖం మోగింది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా శనివారం(ఆగస్టు 30) జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలు నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేసిన అన్ని ప్రాదేశిక నియోజకవర్గాల పరిధిలో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాను రూపొందించి ప్రచురించాలని జిల్లా ఎన్నికల అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలు నిర్వహణకు అయా జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది రాష్ట్ర ఎన్నికల. సెప్టెంబరు 10వ తేదీ నాటికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురించాలని పేర్కొంది. సెప్టెంబరు 6వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఈసీ కోరింది. అలాగే పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలు - మిగతా3లో



## 'వీధికుక్కల కేసుతో నేనిప్పుడు వరల్డ్ ఫేమస్'

- జస్టిస్ విక్రమ్ నాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- చిన్న చిన్న పనులు కారణంగా నేను న్యాయవాద వర్గాల్లో ప్రసిద్ధి చెందాను
- కానీ వీధికక్కల కేసు కారణంగా ఈ దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మొత్తం పౌర సమాజంలో నాకు గుర్తింపు ఇచ్చినందుకు వీధి కుక్కలకు కూడా నేను కృతజ్ఞుడను.

# హైదరాబాద్ విమోచన దినోత్సవం ముందు ప్రధాని మోదీ సందేశం

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ద్వారా హైదరాబాద్ ప్రజలు చేసిన నిస్వార్థ త్యాగాలను గుర్తుచేశారు
- భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేతృత్వంలోని 'ఆపరేషన్ పోలో'ను ప్రశంసించారు
- ఇది నిజాం పాలన నుంచి హైదరాబాద్ విముక్తికి దారితీసింది



హైదరాబాద్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం 'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని బోరబండ సైట్-3, ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ద్వారా హైదరాబాద్ ప్రజలు చేసిన నిస్వార్థ త్యాగాలను గుర్తుచేశారని.. అలాగే భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేతృత్వంలోని 'ఆపరేషన్ పోలో'ను ప్రశంసించారని తెలిపారు కిషన్‌రెడ్డి. ఇది నిజాం పాలన నుంచి హైదరాబాద్ విముక్తికి దారితీసిందని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. స్వాతంత్ర్యం రావడానికి హైదరాబాద్ 1948 సెప్టెంబర్ 17వ తేదీ వరకు ఎలా - మిగతా3లో



## డ్రాగన్, ఏనుగు కలిసి ఆడాలి

- ప్రధాని మోదీతో ద్వైపాక్షిక భేటీలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్
- భారత్-చైనా దేశాలు స్నేహంగా ఉండటం సరైన నిర్ణయం
- ప్రధాని మోదీని మరోసారి కలవడం తనకు ఎంతో ఆనందంగా ఉంది
- ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు..
- గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులు

# రిజర్వేషన్ ఏద్దైనా జడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికల్లో, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు పోటీకి సిద్ధం కావాలి..

స్పెషల్ ఫోకస్!!

నిస్వార్థంగా ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించిన విద్యార్థి నాయకులే, పాలకులు కావాలి...

ఈ ఎన్నికల్లో అభ్యర్థి గుణ గణాలే ప్రజా సేవకు బలం

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ అన్నం ప్రవీణ్

**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** నాడు తెలంగాణ ప్రాంత ప్రజల హక్కుల కోసం, సంక్షేమం కోసం, భవిష్యత్తు తరాల కోసం, నీళ్లు నిధుల నియామకాల కోసం, పోలీస్ నిర్బంధాలను, కేసులను, అరెస్టులను ఎదుర్కొని తమ చదువులను జీవితాలను, ప్రాణాలను పణంగా పెట్టి, కుటుంబాలకు దూరంగా ఉండి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏ ప్రయోజనం లేకుండా నిస్వార్థంగా పోరాటం చేసిన వారు తెలంగాణ విద్యార్థులు. అంతటి త్యాగం చేసిన విద్యార్థి ఉద్యమకారులను రాజకీయ పార్టీలు వాడుకొని వదిలేయడంలో ముందంజలో ఉన్నాయి. ఈ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో ప్రతి పార్టీకి తెలియజేస్తున్నాం. విద్యార్థి ఉద్యమాకారులను గుర్తించి, ప్రతి ప్రధాన పార్టీలన్నీ జైలు జీవితం గడిపిన, అరెస్టుల పాలైన, నిర్బంధాల పాలైన, విద్యార్థి ఉద్యమాకారులకే 'బి ఫామ్' కేటాయించి ఉద్యమ త్యాగాలను గుర్తించాల్సిన అవసరం ఉంది.తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులతోనే అవినీతి రహిత నాయకత్వం వస్తుంది. దాని వల్ల ప్రజలతో ఉన్న అనుబంధం పెరిగి, ప్రజా సంక్షేమం పెరుగుతుంది. యువతకు కొత్త స్ఫూర్తి లభిస్తుంది. ఉద్యమ స్ఫూర్తికి నిజమైన గౌరవం అందుతుంది.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో, క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలపై విద్యార్థి ఉద్యమాకారులకే ఎక్కువ అవగాహన ఉంది. తెలంగాణ సమాజం పట్ల అంకితభావంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి, రాష్ట్రాన్ని సాధించుకోవడం కోసం ఎనలేని కృషి చేసిన విద్యార్థి యువతకే క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉంటుంది. అటువంటి విద్యార్థి యువ నాయకులకే పాలించే అవకాశం ఇస్తే సంక్షేమాన్ని ప్రజలకు చేరుస్తూ, ప్రజల సమస్యల్లో కష్టసుఖాల్లో పాలుపంచుకునే నైపుణ్యత విద్యార్థి నాయకులకే ఉంటుంది. అందుకే, తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులకే ప్రాధాన్యం ఇవ్వాలి. అందుకోసం రాజకీయ పునరుద్ధరణకు ఇదే సమయమని భావిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థుల పాత్ర అసమానమైనది. తమ స్వంత జీవితాన్ని, చదువులను, భవిష్యత్తును పక్కన పెట్టి, తెలంగాణ ప్రజా హక్కుల కోసం త్యాగం చేసిన వారే ఈ విద్యార్థి నాయకులు. వారిలో చాలామంది పాస్‌పోర్టులా విలువైన డిగ్రీలు మధ్యలో వదిలి ఉద్యమంలో నిమగ్నమయ్యారు. తమ కుటుంబ భవిష్యత్‌ను కూడా లెక్కచేయకుండా జైళ్లకు వెళ్లారు. పోలీసులు చేసిన అణచివేతలు, నిందలతో, లాఠీలతో పోరాడారే తప్ప! ఒక్క అడుగు కూడా వెనక్కి వేయకుండా తెలంగాణ ప్రజా ఉద్యమానికే అంకితమయ్యారు. తెలంగాణ ఉద్యమంలో: అనేక మంది విద్యార్థి నాయకులు ఉద్యమంలో తలమునకయ్యారు. కొందరు పోలీసులు పెట్టిన తప్పుడు కేసులతో ఇప్పటికీ కోర్టుల్లో న్యాయం కోసం పోరాడుతున్నారు. తెలంగాణ కోసం తాము నిలబడతామని ముందు వరసలో నిలబడ్డారు .ఈ త్యాగానికి న్యాయమైన గుర్తింపు కావాలి. ఇప్పటి రాజకీయ దశలో, ఉద్యమంలో నిబద్ధతతో పనిచేసిన విద్యార్థి నాయకులకు అవకాశం ఇవ్వకపోతే ఉద్యమ తత్వాన్ని అవమానపరిచినట్లే. పలు ప్రధాన రాజకీయ పార్టీలు, ఉద్యమాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటూ, నిజంగా ఉద్యమాన్ని నడిపిన వారిని విస్మరిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.విద్యార్థి ఉద్యమ నాయకులకు ఇప్పటికైనా టికెట్లలో ప్రాధాన్యత ఇవ్వాలి స్థానిక సంస్థల నుండి శాసనసభ స్థాయి వరకు తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితం గడిపిన వారికి ప్రత్యేక అవకాశం ఇవ్వాలి. అది ఉద్యమాకారుల త్యాగానికి గుర్తింపు.ఉద్యమమే ఊపిరిగా పోరాడిన వారికి రాజకీయ గుర్తింపు న్యాయబద్ధమైంది.2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ జరిగింది. ఈ అవతరణ ఎన్నో దశాబ్దాల ఉద్యమాల ఫలితం అని యావత్ భారతదేశం మొత్తానికి తెలిసిన విషయమే. ఎందరో కృషి అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటం అనేక ఉద్యమాల తోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. 1969 లో జరిగిన మహా ఉద్యమం స్ఫూర్తి 2009 ఉద్యమం రాష్ట్రం సాధించడానికి గొప్ప మార్గాలు చూపెట్టింది. తెలంగాణ సమాజమంతా తెలంగాణ జేఏసీగా ఏర్పడి, క్షేత్రస్థాయిలో ప్రజలందరిని చైతన్యం చేసి, తెలంగాణ రాష్ట్రం సిద్ధించేందుకు ఎనలేని కృషిచేసిన ఘనత తెలంగాణ ఉద్యమకారులదే. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పదేళ్లు అధికారంలో ఉన్నా కూడా తెలంగాణ ఉద్యమకారులను ముఖ్యంగా, విద్యార్థి ఉద్యమకారులను అత్యంత దారుణంగా నిర్లక్ష్యం చేసింది. ఉద్యమకారుల పక్షాన ఏమాత్రం ఆలోచించకుండా వారి సంక్షేమాన్ని చూడకుండా, వారికి రాజకీయపరమైన ఉద్యోగ పరమైన అవకాశాలు ఇవ్వకుండా, అత్యంత చిన్న చూపు చూసింది. 2023 ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల తిరుగుబాటుతో ఆ పార్టీ అధికారాన్ని సైతం కోల్పోవాల్సి వచ్చింది.2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల్లో ఉద్యమాకారుల అంశాన్ని చేర్చి ఉద్యమకారులను గుర్తించింది. వెంటనే ఆ హామీలను అమలు చేసే ప్రకటన చేయాలని కోరుతున్నాం. అలాగే గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాల వల్లనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తెలంగాణ ఉద్యమకారులు ఎంతో కృషి చేయడం జరిగింది. రాజకీయపరంగా కూడా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కీలక భూమిక పోషించాలని కోరుతున్నాం. ఉద్యమాల తొలి పొద్దులు విద్యార్థులు. అలాంటి విద్యార్థులు లేని ఉద్యమం లేదు. విద్యార్థులు లేని పోరాటం లేదు. కానీ ప్రధాన పార్టీలు మాత్రం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడంలో నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నాయి. ఈ దశలో ప్రధాన పార్టీలను తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులను ఇప్పుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుర్తించి , జడ్పిటిసిలుగా, ఎంపీటీసీలుగా, సర్పంచులుగా తెలంగాణ ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని కోరుతూ, అదే స్థాయిలో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు స్వతంత్ర అభ్యర్థులుగా నైనా ఏ రిజర్వేషన్ వచ్చిన పోటీకి సిద్ధంగా ఉండాలని, సమాజ బాగు కోసం ముందు ఉండేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ఉంది.ప్రత్యేక తెలంగాణ కోసం



పోరాడిన విద్యార్థి యోధులు ఇప్పుడు ప్రజాప్రతినిధులుగా ముందుకు రావాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దం దాటినా, ఆ పునాది రాళ్లు వేసిన విద్యార్థి ఉద్యమకారుల బలిదానాలు, ఇప్పటికీ ప్రజల మనస్సుల్లో చెరగని గుర్తుగా నిలిచాయి. విశ్వవిద్యాలయాల్లో చదువుకునే వయసులో, ఉద్యమాలకు ప్రాణం పెట్టి, నిర్బంధాలు ఎదుర్కొని, క్షేత్రస్థాయిలో ఉద్యమించి, ఏ పదవులు లేకుండా స్వప్రయోజనం ఏది ఆశించకుండా, జైలు జీవితం గడిపిన వారు తెలంగాణ ఉద్యమ విద్యార్థి యోధులు..ఈ క్రమంలో ఇప్పుడు జరగనున్న జడ్పీటీసీ ఎన్నికలు విద్యార్థి ఉద్యమకారులకు ఒక చారిత్రాత్మక అవకాశం. పల్లెల్లో ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉన్న వీరు, స్థానిక పాలనకు అనుకూలమైన నాయకులుగా సేవలు అందించే సమయం ఇది. ఉద్యమంలో చూపిన నిబద్ధతను ప్రజాసేవకు అంకితమిచ్చే సమయమిది .ప్రధాన రాజకీయ పార్టీలకు ఓ విజ్ఞప్తి:ఈ ఉద్యమ యోధులను గుర్తించి, జడ్పీటీసీ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇచ్చి, వీరికి పాలనలో భాగస్వామ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రధాన రాజకీయ పార్టీలదే. ఉద్యమ సమయంలో విద్యార్థి ఉద్యమకారులు చేసిన పోరాటాన్ని గుర్తించి, ఇప్పుడు ప్రజల ముందుకు తీసుకురావడం ద్వారా నిజమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలి .వీరిపై ఉన్న కేసులు, త్యాగాలు, జీవితంలో ఆగిపోయిన అవకాశాలను గుర్తుంచుకొని, ఉద్యమ నాయకత్వాన్ని నమ్మిన ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలి. ఓ విద్యార్థి నాయకుడా, ఉద్యమంలో గెలిచినవాడివి. ఇప్పుడు ప్రజాస్వామ్యంలో నడిచే నాయకుడిగా మారు...ప్రజల మధ్యకి వెళ్ళి, మళ్ళీ ఉద్యమ జ్వాలను ప్రజాసేవగా మార్చు...నేడు ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని చూపించే సమయం ఇది...ప్రజల పక్షాన నినాదాలు చేసిన నాయకత్వ పటిమతోనే, ఇప్పుడు ప్రజల అభివృద్ధి కోసం మాట ఇచ్చి నిలబడే సమయం ఇది.ప్రత్యేక రాష్ట్ర సాధనలో పాలు పంచుకున్న విద్యార్థి నాయకులు ఎన్నికల బరిలోకి దిగాలని పిలుపునిస్తూ, ఈ యువ విద్యార్థి నాయకులను ప్రధాన పార్టీలు గుర్తించి, జడ్పీటీసీ , ఎంపీటీసీ బీఫాంలు కేటాయించండి, పాలనలోకి తీసుకురండి, ఉద్యమ త్యాగాలకు గౌరవం ఇవ్వండి..

## గుండ్లగడ్డ కిష్టబావి గణపతి ఆలయం. మహా అన్నప్రసాదం

**సామాన్యుడి అస్త్రం జనగామ:** జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం వద్దా మహా అన్నప్రసాదం. కార్యక్రమం జరిగినది.శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో.ఆదివారం రోజు అన్న ప్రసాదం చేయడం జరిగింది. అన్నదాతలు ఉప్పుగల్ల రవీందర్ రజని దంపతులు గట్టు దామోదర్ వీణ దంపతులు నాంపల్లి శ్రీనివాస్ స్వరూప దంపతులు ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది. కరుణ గణపతి చాలా మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవా కమిటీ కార్యకర్తలు గుదినియి త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్ దుబాయ్ శీను గట్టు రమేష్, ప్రవీణ్ కుమార్, శివ కుమార్. లింగమూర్తి సంతోష్, శంకర్ ప్రసాద్.



బాబురావు, సత్తయ్య, గోగీకర్ శివాజీ , అనిల్, కట్కూరి రామకృష్ణ, మిట్టు తదితరులు పాల్గొన్నారు,

## కాకర్ల ఆటో యూనియన్ఆధ్వర్యంలో, రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు

**సామాన్యుడి అస్త్రం వైరా:** జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం చేసి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. కాకర్ల నుండి పడమటి నర్సాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి పోవడంతో తరచూ ప్రమాదాలు జరు గుతున్నాయి అని. ఆటో యూని యన్ సభ్యులంతా కలిసి శ్రమ దానం చేశారు. యూనియన్ సభ్యులు మాట్లాడుతూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫండ్స్ లేవంటూ పట్టించుకోవట్లేదని. మాకు అన్నం పెట్టే ఆటోలకు ప్రమాదాలు జరిగితే జీవించలేమని మాకు మేమే స్వతహాగా శ్రమదానం చేసుకొని నాలుగు కిలోమీటర్ల రహదారిని శుభ్రం చేసుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో కొండే రమేష్, గున్నం వెంకటేశ్వర్లు,




నరసింహారావు,వెంకటప్పయ్య, మురళి, తదితరులు పాల్గొన్నారు

## రక్షణ త్రైపాక్షిక సమావేశం




**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని:** ఆదివారం రోజు సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ (ఐ ఆర్ ఎస్) రక్షణ త్రైపాక్షిక సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డీ జీ ఎమ్ ఎస్) ఉజ్వల్ థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ టి. ఆర్. కన్నన్ ఆహ్వానించారు అనంతరం గోదావరిఖని గెస్ట్ హౌస్ ప్రాంగణంలో సింగరేణి సి అండ్ ఎండి ఎన్ బలరాం నాయక్ తో కలిసి మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఏరియా జిఎం లు. డీ జీఎం ఫారెస్ట్ బానోత్ కర్ణ గుర్తింపు సంఘం నాయకులు ఇతర అధికారులు పాల్గొన్నారు

## జనగామ యాదవ నగర్ లోని గణనాధుని దర్శించుకున్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్.



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం జనగామ లోని యాదవ నగర్ లో బస్తీ వాసులు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలను చాలా ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని, డివిజన్ ప్రజలందరికీ ఆరోగ్యాన్ని, సంతోషాలను కల్పించాలని ఆ దేవుడి దీవేనలు ఉండాలని కోరుకుంటూ బస్తీ వాసులకు నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు దోరగండ్ల మల్లయ్య, సిపిఐ గ్రామ కమిటి నాయకులు అర్కటి శ్రీనివాస్ తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గణపతి మహా అన్నదాన కార్యక్రమం

మార్కెట్ డైరెక్టర్ జితేందర్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం కమలాపురం :** ఈరోజు కమలాపూర్ మండలం అంబాల గణేష్ నగర్ లో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కెత్తె విజయేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ ,స్థానిక సీఐ హరికృష్ణ , మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ మాజీ సర్పంచ్ కెత్తె రవి మరియు గ్రామస్తులు





## పట్టణంలోని బాలాజీ నగర్ లో వైభవంగా కుంకుమార్చన పూజా కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం జనగామ:** జనగామ పట్టణంలోని బాలాజీ నగర్ లో వినాయక మిత్ర బృందం ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభంగా నిర్వహిస్తున్నారు.భక్తి శ్రద్ధలతో భక్తులు ప్రతి రోజు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఆదివారం 5వ రోజు మహిళలు సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వినాయకుడి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీర్వచనం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## పట్టణంలోని బాలాజీ నగర్ 3వ వార్డులో అన్నదాన కార్యక్రమం



**జనగామ,ఆగస్టు 31 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ పట్టణంలోని బాలాజీ నగర్ 3వ వార్డులో బాలాజీ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలో బాగంగా ప్రతి సంవత్సరం ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసూలు పాల్గొన్నారు

# షాద్ నగర్ స్థిరాస్తి వ్యాపారంలో అద్భుతాలు సృష్టించాలి..

**ప్రముఖ సినీనటి రాశి**

**శ్రీ లక్ష్మి బాలాజీ వెంచర్ ను ప్రారంభించిన సినీ నటి రాశి**

**శ్రీ లక్ష్మి బాలాజీ నిర్వాహకులకు అభినందనలు..**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు అత్యంత దగ్గరలో అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ పట్టణంలో వెంచర్ల నిర్వహణ చాలా బాగుందని సినీనటి రాశి అన్నారు. పట్టణంలోని చౌడమ్మ గుట్ట సమీపంలో శ్రీ లక్ష్మి బాలాజీ వెంచర్ ను ఆదివారం నటి రాశి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంచర్ నిర్వహణ చాలా బాగుందని, కొనుగోలు ఆదరణ పొందేలా నిర్వాహకులు సౌలభ్యాన్ని కల్పించాలని ఆమె సూచించారు. అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ లాంటి పట్టణాలలో ప్లాట్లను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో మంచి లాభాలు ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఇక్కడి వారికి అందుబాటులో అన్ని సదుపాయాలతో, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఈ వెంచర్ ఏర్పాటు అయిందని ఆమె అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సినీనటి రాశి వస్తున్నట్లు ప్రచారం జరగడంతో చాలామంది వెంచర్ వద్దకు చేరుకున్నారు. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు పోటీలు పడ్డారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను ఘనంగా సత్కరించారు. కొనుగోలుదారులకు అందుబాటులో ఉన్న ధరల్లో ప్లాట్లు అందజేస్తున్నామని, నిబంధనలకు అనుగుణంగా ప్లాట్ల రూపకల్పన జరిగిందని ఈ సందర్భంగా వెంచర్ నిర్వాహకులు వెల్లడించారు. 46 ఎకరాల్లో 578 ప్లాట్లు ఈ వెంచర్ లో అందుబాటులో ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఒక్కో ప్లాటు 165 గజాలతో ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. శ్రీ లక్ష్మి బాలాజీ టౌన్షిప్ నిర్వాహకులు శ్రీ రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీరారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎల్కుర్తి శ్రీనివాస్, జెమ్ గ్రూప్ మార్కెటింగ్ పార్ట్నర్ పిసి రావు, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ప్లాట్ లకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు 9989256633 నంబర్ కు సంప్రదించగలరని నిర్వాహకులు పేర్కొన్నారు..

# ఏజెన్సీ గ్రామాలకు మత్తెక్కిస్తున్న మణుగూరు మద్యం సిండికేట్

**మద్యం మాఫియా.. ఏజెన్సీలో అడ్డగోలు దందా**

**ఎక్కడ పడితే అక్కడ**

**తాగినోడుకి తాగినంతలి**

**బెల్టు షాపుల్లోనూ కావాల్సిన బ్రాండ్లు**

**ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు**

**చోద్యం చూస్తున్న అధికారులు**

**బెల్టు షాపులను అరికట్టండి మనుషులను రక్షించండి**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** ఏజెన్సీ గ్రామాలను మణుగూరు మద్యం సిండికేట్ వ్యాపారం మత్తెక్కిస్తుంది. ఏజెన్సీ ప్రాంత గ్రామాలలో మద్యం మాఫియాకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. లక్షల్లో మద్యాన్ని కొనుగోలు చేస్తున్న వ్యాపారులు అక్రమంగా కోట్ల రూపాయలకు పడగలెత్తేందుకు మాఫియాకు తెరలేపి, ఎమ్మార్పీ కంటే అధిక ధరలతో అడ్డగోలుగా దందా చేస్తున్నారు. పినపాక నియోజకవర్గంలో మద్యం షాపుల వ్యాపారులు సిండికేట్ తో విచ్చలవిడి అమ్మకాలకు తెర లేపారు. అధికారుల కనుసన్నల్లోనే 24 గంటల పాటు బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఓవైపు ప్రభుత్వ వైన్ షాపులలో మరో వైపు బెల్ట్ షాపులలో అధిక రేట్లకు మద్యం విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీలు చేపట్టక పోవడంలో ఆంతర్యం ఏమిటి? మండల కేంద్రంలో ఎక్కడపడితే అక్కడ తాగినోడుకి తాగినంత మందు మస్తుగా దొరుకుతున్నది. ఏ ఊర్లో చూసినా, ఏ సందులో చూసినా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లెక్క వెలుస్తున్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా వాటిలో మద్యం బహిరంగంగా విక్రయిస్తున్నారు. ఎక్కడ చూసిన వైన్ షాప్ కంటే బెల్టు షాప్ల ముందే జనం బారులు తీరుతున్నారు. ఏజెన్సీలో అధిక ధరలతో అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా తేజరిల్లుతోంది. ఈ విషయంలో సంబంధిత ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. పట్టపగలే బెల్టు షాపులకు మద్యం తరలివెళ్తున్న, తెలిపినప్పటికీ, మద్యం అక్రమ విక్రయాల పట్ల ఎక్సైజ్ అధికారులు తమకేమీ పట్టవు అన్నట్టు గాఢ నిద్రలో మునిగిపోతున్నారు. మరోవైపు బెల్ట్ షాపుల వల్ల మద్యపానం వినియోగం పెరగడమే కాకుండా నియంత్రణ లేని మద్యం అమ్మకాలతో అనేకమంది అప్పుల పాలవుతున్నారు, మహిళలు వేధింపులకు గురవుతారు, అల్లరి మూకలు పెట్రేగి పోతాన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అధిక ప్రమాదాలు చోటుచేసుకుని కొంతమంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. చాలామంది గాయాల పాలవుతున్నారు. ఇంత జరుగుతున్నా మద్యం సిండికేట్ వ్యాపారంపై ఎక్సైజ్ అధికారులు గానీ, లిక్కర్ అక్రమ దందాను అరికట్టాల్సిన విజిలెన్స్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విషయం స్పష్టమవుతోంది. జిల్లా స్థాయి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక దాడులకు దిగకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఊరూరా బెల్ట్షాపులు కొనసాగుతున్నా పట్టించుకోవడం లేదని, గుడుంబా తయారీదారులను నియంత్రించేందుకంటూ



కాలం పొద్దుపుచ్చే విధులు, విధానాలు అనే ఎక్సైజ్ అధికారులు మద్యం దందాను కూడ నియంత్రించాలి. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు మండలంలో జరుగుతున్న మద్యం దందాపై దృష్టి పెట్టి, మద్యం దందాను కట్టడి చేసే విధంగా చర్యలు చేపట్టి. బెల్ట్ షాపులను ఎక్కడకక్కడ కట్టడి చేయాలి. బెల్ట్ షాపులను పెట్టి పోషిస్తున్నది సిండికేట్ దందానే వైన్ షాప్ లో కావలసిన బ్రాండ్లు దొరకకుండా చేసి బెల్టు షాపులకు సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నారు అయ్యా ఎక్సైజ్ అధికారులు, విజిలెన్స్ అధికారులు, జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బెల్ట్ షాపులను అరికట్టండి మనుషులను రక్షించండి.

# పడకేసిన మణుగూరు మున్సిపాలిటీ పారిశుద్ధ్య పనులు

**మణుగూరు మున్సిపాలిటీలో కొత్త కొండాపురం మాయం**

**ఆరు నెలల నుంచి పారిశుద్ధ్య వాహనాల జాడలేదు**

**మున్సిపాలిటీ కమిషనర్ కొత్త కొండాపూరాన్ని మరిచారా? లేక కొత్త పంచాయతీగా ప్రకటించారా?**

**పారిశుద్ధ్య వాహనానికి కొత్త కొండాపురం అడ్రస్ కాస్త చెప్పండి**







**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** మణుగూరు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులు నామమాత్రంగా జరుగుతున్నాయి. కొత్త కొండాపురంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో చెత్తాచెదారం తొలగించడం లేదు. గత ఆరు నెలల నుంచి చెత్త సేకరణ వాహనాలు కొత్త కొండాపురం గ్రామానికి రావడం లేదు. కొత్త కొండాపురం గ్రామం మునిసిపాలిటీ పరిధిలో లేదనుకుంటున్నారో మరి కొత్త పంచాయతీగా ప్రకటించారని అనుకుంటున్నారో తెలియదు గాని ఈ గ్రామ పారిశుద్ధ్యని మరిచారు. నెలల తరబడి వీధిలైట్ల పరిస్థితి కూడా అలాగే తగలాడింది. వీధి దీపాలు లేక రాత్రి సమయంలో పిల్ల జల్లలు బయటికి రావాలంటే పాముల భయంతో వణికి పోతున్నారు చుట్టూ సోలార్ ప్లాంటు ఉండడంతో అందులో నుంచి పాములు విపరీతంగా వస్తున్నాయి. వీలైనంత త్వరగా వీధిలైట్లను సరిచేయాలని కొత్త కొండాపురం గ్రామ ప్రజలు కోరుతున్నారు. సింగరేణి సిఎస్ఆర్ నిధుల ద్వారా డ్రైనేజ్ పనులను ప్రారంభించి వర్షాల కారణంగా సగంలోనే ఆగిపోయ్యాయి. దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. కాల్వలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉండి దోమలు విపరీతంగా పెరిగి రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉన్నారు. వారితో పాటు జవాన్లు, ఇన్చార్జ్లను నియామకం చేశారు. అయినా పర్యవేక్షణ మాత్రం సక్రమంగా లేదు. కమిషనర్ పనులను ఏమాత్రం పర్యవేక్షించడం లేదు. దీంతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. ప్రధాన రహదారుల్లో మాత్రమే ప్రతీరోజు పనులు చేస్తున్నారు. శివారు కాలనీల్లో మాత్రం నామమాత్రంగా పనులు చేస్తున్నారు. ప్రతీరోజు వార్డుల్లో వాహనాలు రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**చెత్తాచెదారం..**

గత ఆరు నెలలుగా చెత్త సేకరణ వాహనాలు రాకపోవడంతో చెత్తను ఎక్కడ వెయ్యాలో అర్థం కాని పరిస్థితి. చుట్టూ సోలార్ ప్లాంట్ ప్రహరీ గోడ ఉంది చెత్త పడేయడానికి ఖాళీ ప్రదేశం కూడా లేదు. దీంతో రోడ్లపై చెత్తాచెదారం రోజుల తరబడి ఉండిపోతుంది. పలు ప్రాంతాల్లో 15 రోజులు దాటినా చెత్తాచెదారం తొలగించడం లేదు. దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారి పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. వాటితో పాటు దోమల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. కాగా కాల్వలను నెలకు ఒకసారి కూడా శుభ్రం చేయడం లేదు.

**సీజనల్ వ్యాధులు..**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో రోగులు ఆస్పత్రుల బాట పడుతున్నారు. కాగా మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, దోమల సంఖ్య తగ్గించేందుకు ఫాగింగ్‌తో పాటు ఆయిల్ బాల్స్ వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## డీసీపీ చేత విగ్నేష్ కి ప్రథమ బహుమతి



**జనగామ,ఆగస్టు 31 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీలో గత 45 సంవత్సరాలుగా భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న గణేష్ నవరాత్రులలో ఆటల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరైనారు. మొదటగా వినాయకుడి పూజా కార్యక్రమం లో పాల్గొని అనంతరం ఆటల పోటీల్లో గెలిచిన పిల్లలకు బహుమతులు అందజేశారు స్పూన్ రేస్ పోటీలో ప్రథమ బహుమతిని శ్రీ ఆదిత్య విగ్నేష్ పటేల్ అందుకున్నారు డిసిపి రాజమహేంద్ర నాయక్ ని నిర్వాహకులు వెంకటేశ్వర్ల స్వామి జ్ఞాపికతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, మాచర్ల కిరణ్, శ్రీకాంత్, వినయ్, రాజు, పవన్, బాలాదిత్య, శ్రీ విగ్నేష్, చారి తదితర భక్తులు పాల్గొన్నారు

## అప్సర్ పటేల్ కు పదవి విరమణ శుభాకాంక్షలు

**జర్నలిస్టు లక్కాకుల రమేష్ కుమార్**




**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** అప్సర్ పటేల్ కు పదవి విరమణ శుభాకాంక్షలు షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ లక్కాకుల రమేష్ కుమార్ తెలియజేశారు. తహాసిల్దార్ కార్యాలయంలో మొదటిగా విఏవోగా తర్వాత పంచాయతీ సెక్రటరీగా వీఆర్వోగా మహబూబ్ నగర్ ఉమ్మడి కలెక్టర్ ఆఫీసులో ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో రిటైర్మెంట్ తీసుకున్న అప్సర్ పటేల్ కు ఘనంగా మిత్రులతో కలిసి సన్మానం చేయడం జరిగింది. ఇందులో సీనియర్ జర్నలిస్ట్ లక్కాకుల రమేష్ కుమార్ వెంకటేశ్వర ఫైనాన్స్ అధినేత గౌరీ శంకర్ పాల్గొన్నారు..

## నెట్ ఫ్లిక్స్ పేరిట బురిడి

**షాద్ నగర్ లో రూ. 70వేల మోసం**

**నెట్ ఫ్లిక్స్ లో రీఛార్జ్ చేయాలా అంటూ ఫోన్ పే ద్వారాఆన్ లైన్ దోపిడి**

**ప్రజలారా పారాహుషార్**




**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** నెట్ ఫ్లిక్స్ రీఛార్జ్ పేరిట లింక్ ఓపెన్ చేయగానే లైన్లోకి వచ్చిన మోసగాళ్లు ఏకంగా ఫోన్ పే ద్వారా రూ.70 వేలు దోచేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని క్రిస్టియన్ కాలనీకి చెందిన సిద్ధి లింగయ్య అలియాస్ శివ బుక్ సెంటర్ సిద్దు ఫోన్లో నెట్ ఫ్లిక్స్ రీఛార్జ్ పేరిట లింక్ యాడ్ అయ్యారు. అవతలి నుండి ఒక వ్యక్తి మాట్లాడుతూ రీఛార్జ్ చేస్తాం అంటూ ఫోన్ పే ద్వారా హిస్టరీ లోకి వెళ్లి చూడండి అంటూ చెప్పగానే సిద్దు నమ్మి రీఛార్జ్ కోసం ఫోన్ ఓపెన్ చేయగానే డబ్బులు మాయం అయ్యాయి. దాదాపు రెండు పర్యాయాలు 70 వేల రూపాయలు మాయం అయ్యాయి. ఇది తెలిసి సిద్దు అలర్ట్ అయ్యారు. అప్పటికే వేలాది రూపాయలు తన అకౌంట్లో మాయం కావడంతో లబోదిబోమన్నారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయునట్లు బాధితుడు సిద్దు తెలిపారు. ఆన్లైన్ మోసాల పట్ల ప్రజల ప్రమాదంగా ఉండాల్సిన అవసరం ఉంది. రీఛార్జ్ పేరిట ఫోన్లో చేసిన లింకులు పెట్టిన అవి ఓపెన్ చేయకూడదని చెబుతున్నారు. బాధితుడికి న్యాయం చేయాలని కోరుతున్నారు..

## జూలూరుపాడు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎన్నిక

**చాపలమడుగు రామ్మూర్తి ఏకగ్రీవ ఎన్నిక**

**అభినందనలు తెలిపిన లాకావత్ గిరిబాబు**



**సామాన్యుడి యస్త్రం వైరా :** జూలూరుపాడు మండలంలోని ఫంక్షన్ నందు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్, రేగా కాంతారావు ఆదేశాల మేరకు జూలూరుపాడు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా చాపలమడుగు రామ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభినందనలు తెలిపారు

## గజ్వేల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ గా శ్రావణ్ రెడ్డీ నియామకం గజ్వేల్:



**సామాన్యుడి అస్త్రం** గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ – సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా శ్రవణ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ – కో ఆర్డినేటర్ గా నూతనంగా నియమించబడిన మర్కూక్ మండల్ మర్కూక్ గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ రెడ్డి గారిని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నియమించింది. .శ్రవణ్ రెడ్డిపై నమ్మకం ఉంచి గజ్వేల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా నియమించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారికి ,నేషనల్ సోషల్ మీడియా ఇంచార్జ్ మను జైన్ గారికి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ వంగా లక్ష్మీకాంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియచేసారు.. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటా అని శ్రవణ్ రెడ్డి గారు సూచించారు

## బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ నియోజకవర్గానికి చెందిన కొత్తపల్లి సతీష్ కుమార్

**సామాన్యుడి అస్త్రం జనగామ:** జనగామ నియోజకవర్గానికి చెందిన కొత్తపల్లి సతీష్ కుమార్ హైదరాబాద్‌లోని బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని, తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బిసి రాజ్యం స్థాపన కోసం అందరూ ఏకతాటిపైకి వచ్చి కలిసి కట్టుగా శ్రమించాల్సిన అవసరం ఉందని 2028లో జరగబోయే ఎన్నికల్లో బిసి జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఆ తర్వాత మల్లన్న సతీష్ కి బిసి పొలిటికల్ జె.ఏ సి కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ మల్లన్న నాయకత్వంలో రాబోయే పార్టీ లో తాను కూడా భాగస్వామ్యమై, కలిసి పనిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు



## ఆధ్య పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం పెన్సిల్లు, పెన్నుల పంపిణీ పండ్ల పంపిణీ

**సామాన్యుడి అస్త్రం జనగామ:** ఎస్‌బిఐ బ్యాంకులో డిపార్ట్మెంట్ చెందినపతానేని దీప్తి అలేఖ్య అభిరామ్ కుమార్తె పతానేని సాయి ఆధ్య పుట్టినరోజు సందర్భంగా, జనగామ జిల్లా కేంద్రంలోని అతిథి గురుకుల అనాధ ఆశ్రమం మరియు రాజరాజేశ్వరి ఆశ్రమంల్లో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం పెన్సిల్లు, పెన్నుల పంపిణీ పండ్ల పంపిణీ ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పుట్టినరోజును చిన్నారుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. వారికి అన్నదానం చేయడం మనసుకు తృప్తినిచ్చింది," అని పేర్కొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు అందించిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భువనగిరి రైల్వే డిపార్ట్మెంట్ సీఐ రవి యాదవ్ జోగు





భాస్కర్, నరేంద్ర పవన్, కర్రె రాజశేఖర్, జోగు ఉదయ్, రోహిత్, రావణ్ రాజ్, నామాల సిద్ధులు గౌడ్, మను తదితరులు పాల్గొన్నారు. పవన్‌కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ జనగామ జిల్లా మానవ సేవే మాధవ సేవ

## సెప్టెంబర్ 1 న జిల్లావ్యాప్తంగా జెండావిష్కరణల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సామాన్యుడి అస్త్రం జనగామ:** సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి పిలుపు జనగామ . సెప్టెంబర్ 1 న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభ సూచికగా జనగామ జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 1న పార్టీ జెండా ఆవిష్కరణలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి అధ్యక్షతన జరగగా కనకారెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ వాయిదా పోరాట వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు అందులో భాగంగా జనగామ జిల్లాలో కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు సెప్టెంబర్ 1 నుండి 17 వరకు వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు ముఖ్యఅతిథిగా సిపిఎం తెలంగాణ




రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ జెండా ఆవిష్కరణ ప్రారంభ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో పందిగోటి వెంకటయ్య గారి స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభిస్తారని కనుక రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో బొట్ల శేఖర్ బూడిద గోపి సుంచు విజేందర్ భూక్య చందు నాయక్ బొడ్డు కరుణాకర్ నరసింహ రమేష్ ఓద్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సామాన్యుడి అస్త్రం జనగామ:** జనగామ ఆగస్టు 31: రుతుక్రమం మారినపుడు సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ న్యూరాలజిస్ట్ లయన్స్ క్లబ్ జనగామ కింగ్స్ అధ్యక్షుడు లయన్ డా రంజిత్ కుమార్ అన్నారు. కింగ్స్ క్లబ్ మిలీనియం క్లబ్ సంయుక్తంగా ఆదివారం స్థానిక వీవర్స్ కాలనీలో ఆంజనేయ స్వామి గుడి వద్ద మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు సంబంధించిన డాక్టర్లు కే. రంజిత్ కుమార్ డాక్టర్ ఏ విజ్ఞ శ్రీ, డాక్టర్ ప్రీతి దయాల్, డాక్టర్ నిశాంత్, డాక్టర్ స్వప్న మూర్తి, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ కనకరాజు, డాక్టర్ నవీన్, డాక్టర్ శివకుమార్ పాల్గొనీ సుమారుగా 450 మంది అవసరర్థులకు వైద్య సేవలందించారు. పరీక్షలు నిర్వహించి సూచనలతో పాటు అవసరార్థులకు తగినన్ని మందులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశు రాములు గారు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లను మరియు క్లబ్బు సభ్యులను అభినందించారు. మిలీనియం క్లబ్ అధ్యక్షుడు లయన్ బండ బిక్షపతి తొలుత స్వాగతం పలికారు. శిబిరంలో పాల్గొన్న డాక్టర్లను అభినందిస్తూ కోఆర్డినేటర్ శ్రీరామ్ శ్రీనివాస్, జోన్ చైర్మన్ బైరు వెంకటేశ్వర్లు డాక్టర్ల బృందం సభ్యులను అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పూర్వ రీజియన్ చైర్మన్లు ఏనుగు నర్సిరెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, క్లబ్ కార్యదర్శి వెంకట ప్రసాద్, సభ్యులు యాట వెంకటేశ్వర్లు, వెర్రి వేణుగోపాల్ రెడ్డి, బొంతపల్లి నాగరాజు, పూర్ణచందర్, బిట్ల నాగేంద్రబాబు, కొండ కిరణ్, బత్తిని కిషోర్, ఎనగందుల వెంకటేష్, కొండ శ్రీనివాస్, రచ్చ సత్యనారాయణ, పిట్టల సురేష్





వెంకటేష్, పాసి కంటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## 43 వ డివిజన్ లో వినాయక మండపాన్ని సందర్శించిన సింగరేణి ఎస్ ఓ టూ జి.ఎం డానియల్

- డివిజన్ ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించాలి.

- డివిజన్ లో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత 33 వ డివిజన్ (43 వ డివిజన్) లో గణేష్ యువ మిత్ర మండలి ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల నుండి ఏర్పాటు చేస్తున్న వినాయక మండపానికి ఆదివారం సింగరేణి ఆర్జీ వన్ ఎం.వి.టి.సి మెనేజర్ ఎస్ ఓ టూ జి.ఎం డానియల్ మండపం వద్ద వినాయక విగ్రహానికి నమస్కరించి కొబ్బరి కాయ కొట్టి డివిజన్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆ దేవుడి దీవెనలు ఉండాలని కోరడం జరిగింది, నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని వారికి సూచించారు.అనంతరం విగ్రహ దాత మేదరి శ్రీనివాస్ ప్రేమ లత గార్ల ఆధ్వర్యంలోనే నేడు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందని, ఇంకా ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, ఏఐటియుసి యువ నేత గోడిశల నరేష్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్ తో పాటు విగ్రహ దాత మేదరి ప్రేమలత శ్రీనివాస్, అదే విధంగా గణేష్ యువ మిత్ర మండలి ఉత్సవ కమిటీ సభ్యులు, డివిజన్ పెద్దమనుషులు పెర్క శ్రీనివాస్, తలపల్లి రవి, బంగారు రాజయ్య, సింగం శ్రీనివాస్, వడ్లకొండ ఆకాష్, అభి, బొడ్డు రమేష్, వేణు, మరెళ్ల రాజశేఖర్,గడ్డం శ్రీనివాస్, మల్లికార్జున్,కల్వల సతీష్, గణేష్, వడ్లకొండ సతీష్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గంటవానిపల్లి గ్రామానికి వంతెన నిర్మాణం కొరకు 3 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన ఎరిక్షన్ బాబు



**సామాన్యుడి అస్త్రం ప్రకాశం జిల్లా:** ప్రకాశం జిల్లా,దోర్నాల మండలం, గంటవానిపల్లి బ్రిడ్జి కి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేపించిన ఎరిక్షన్ బాబు.ఈ సందర్భంగా అధికారికంగా దశాబ్దాల సమస్య కు పరిష్కారం చూపి త్వరలోనే పనులను ప్రారంభిస్తామని, ప్రజల సమస్యలను తీర్చడమే తమ లక్ష్యమని తెలిపిన ఎరిక్షన్ బాబు. ప్రభుత్వానికి, ఎరిక్షన్ బాబు కి ధన్యవాదములు తెలిపిన గంటవానిపల్లి ప్రజలు.

## జడ్జీలను దూషించినందుకు కోర్టు అటెండర్ కు 14 రోజులు రిమాండ్



**సామాన్యుడి అస్త్రం ప్రకాశం జిల్లా:** జడ్జిలను ఆకాశ రామన్న ఉత్తరాలు రాసి అసభ్య పదజాలంతో దూషించినందుకు గిద్దలూరు కోర్టు అటెండర్ వెంకట రెడ్డికి 14 రోజులు రిమాండ్ ను జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్ శనివారం విధించారు. జడ్జిలను అసభ్య పదజాలంతో దూషించినట్లు ప్రాథమిక ఆధారాలు లభ్యం కావడంతో గిద్దలూరు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి భరత్ చంద్ర ఫిర్యాదు మేరకు న్యాయమూర్తి ఓంకార్ రిమాండ్ విధించారు.

## చేబర్తి మట్టి గణపతి బృందానికి రామకోటి సంస్థ సన్మానం

మట్టి గణపతిలో అంబేద్కర్ బృందం అందరికీ ఆదర్శం

సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** మట్టి గణపతే శ్రేస్కారమణి ప్రచారాన్ని నిర్వహించి భక్తులను చైతన్య పరుస్తూ పలు గ్రామాల్లో పర్యటించి మట్టి గణపతిని ప్రతిష్టించి పూజిస్తున్న కొందరిని ఎంపిక చేసి సత్కరిస్తున్నారు గజ్వేల్ లోని రామకోటి సంస్థ. అందులో భాగంగా ఆదివారం నాడు మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ భక్త బృందం వారు భారీ మట్టి గణపతిని ప్రతిష్టించిన సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కమిటీ వారికి శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మట్టి గణపతిని ప్రతిష్టించి ఎందరికో ఆదర్శ ప్రాయంగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ కూడా మట్టి గణపతిని వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. విగ్రహాల వల్ల ఎన్నో నష్టాలు ఉన్నాయని తెలిపారు. భక్తులందరికి భద్రాచల తలంబ్రాలను అందజేశారు. మమ్మల్ని గుర్తించి ప్రోత్సాహించడం సంతోషంగా ఉందని రామకోటి రామరాజును చేబర్తి అంబేద్కర్ యూత్ గణేష్ బృందం వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ గణేష్ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాణించిన ఉపాధ్యాయుడు కుర్రెముల యాదగిరి



**సామాన్యుడి అస్త్రం జనగామ:** మూడున్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తి లో కొనసాగుతూనే వివిధ సంస్థలతో అనుబంధం పెంచుకొని బహుముఖ ప్రజ్ఞా శాలిగా రాణించిన లయన్ కుర్రెముల యాదగిరి అభినందనీయులని 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ డా. చంద్రశేఖర్ ఆర్య అన్నారు. ఆగస్టు 30 వరకు ఉపాధ్యాయునిగా పని చేసి మండలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆదివారం జనగామ లో సాయిరామ్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన యాదగిరి అభినందన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లా గవర్నర్ తో పాటు పాల్గొన్న పూర్వ జిల్లా గవర్నర్లు డా. డి. లవకుమార్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాస రావు, కన్న పరశురాములు జిల్లా క్యాబినెట్ కార్యదర్శి ఆర్. ప్రకాశం, కోశాధికారి చల్లా రఘునాథ్ రెడ్డి ఇతర వక్తలు మాట్లాడుతూ యాదగిరి సారు ఉద్యోగం చేస్తూ నే పరపతి సంఘాల ద్వారా బంధు మిత్రులు స్నేహితులలో పొదుపు గురించి ప్రోత్సహించారు. లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టి అవసరార్థులను ఆదుకోవడంలో ప్రధాన భూమిక పోషించారు. వృత్తి పరమైన సంఘ నాయకునిగా రాణించి టి పి టి ఎఫ్ సంస్థ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుని వరకు ఎదిగారు, సామాధికంగా గౌడ అఫిషయల్స్ అండ్ ప్రొఫెషనల్స్ "గోపా" రాష్ట్ర ఉపాధ్యాయుని స్థాయికి ఎదిగారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధనతో పాటు వారికి కావలసిన వస్తుసేకరణలో శ్రద్ధ చూపి సహరించి విద్యార్థుల అభిమానం చూరగొన్న యాదగిరి అభినందనీయులని వక్తలు ప్రశంసించారు. గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న గౌడ్, జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు గౌడ్, ఆర్య వైశ్య మహా సభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ గుప్త, ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌ. అధ్యక్షుడు ఫజ్జూరి గోపయ్య, న్యాయవాదుల సంఘ నాయకులు ప్రసాద రావు, లయన్స్ నాయకులు రేవూరి రమణా రెడ్డి, టి. వెంకట్ రెడ్డి, డా. కిరణ్ కుమార్, సి . ఉపేందర్ రెడ్డి, కుమార్, క్రిష్ణ జీవన్ బజాజ్, కె. రాజశేఖర్ రెడ్డి, డా. అజిత్, సుభాష్, రాజమౌళి, పరపతి సంఘాల నాయకులు ఎన్. ప్రభాకర్ రెడ్డి, కాసర్ల పరశురాములు, దూడల రమేశ్, రాపాక లక్ష్మణ్ , అంబటి రాజయ్య, వి. విజయ కుమార్, టి. రామచంద్రం తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు. కుర్రెముల యాదగిరినీ మాచర్ల ప్రభాకర్ సభకు పరిచయం చేశారు తాను పని చేసిన నిడిగొండ, పెద్దమడురు, కోలుకొండ, చించనకోట, మండలగూడెం తదితర ప్రతి పాఠశాలలో సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల అభిమానం అధికారుల మన్ననలు చూరగొన్నారని తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, స్నేహితులు, లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు పొదుపు సంఘాలు, సామాజిక సాంస్కృతిక సంస్థ ల సభ్యులు పాల్గొని కుర్రెముల యాదగిరి మాధవి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుమారులు నితిన్ వేదశ్రీ దంపతులు, నిఖిల్, రాహుల్ లు యాదగిరి అత్త మామ లు కారుపోతుల యాదగిరి కమలమ్మ దంపతుల మార్గదర్శనం లో "శష్టిపూర్తి" పూజ కార్యక్రమం వేదపండితులచే ఉదయం 7 గం. ల నుండి 12 గం. ల వరకు శాస్త్రోక్తంగా సాంప్రదాయం ప్రకారం జరిపించారు. సన్మాన గ్రహీత కుర్రెముల యాదగిరి మాట్లాడుతూ తన ఉద్యోగ విరమణ సందర్భం పురస్కరించుకొని మా పిల్లలు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన శష్టిపూర్తి వేడుకలో పాల్గొని మా దంపతులను ఆశీర్వదించిన లయన్స్ పెద్దలు, ఉద్యోగ సహచరులు, బంధు మిత్రులు, కుర్రెముల కుటుంబీకులు, సంఘాల నాయకులు సంస్థ ల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థలు ఎన్నికలపై యువకుల పాత్ర అంశంపై సమావేశం

యువత మేలుకోవాలి

**సామాన్యుడి అస్త్రం కోనరావుపేట:** కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఆదివారం రానున్నటువంటి సఆదివారంసంస్థల ఎన్నికల్లో యువకుల పాత్ర అనే అంశంపై సమావేశాన్ని గ్రామ యూత్ సంఘాలు ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా దొబ్బల ప్రవీణ్ కుమార్ వ్యవహరిస్తూ మూడు ప్రధాన అంశాలపై అవగాహన కల్పించారు. రాజకీయాల్లో యువకులు వెనుక బాటు పడటడం . గ్రామాల అభివృద్ధి చర్యలు. ప్రలోభాలకు లొంగని(మద్యం- డబ్బు)యువతను సిద్ధం చేయడంఅనే అంశాల పైన సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామా యువకులు మాట్లాడుతూ... వారసత్వ రాజకీయాలు ఉన్నన్ని రోజులు వాటిని తిరస్కరించకుండా యువకులను రాజకీయాలకు రాలేరు అని అన్నారు. డబ్బులు ఉన్నవాడు రాజకీయం చేస్తూ యువతను మొత్తం మత్తుకు బానిస చేస్తున్నారని అన్నారు. గతంలో క్రీడమైదానాలు ఉన్నచోట నేడు వెంచర్లు వెలియడంతో క్రీడాకారులు ఉన్నచోట నేడుగంజాయి పెరగడం ఎందుకు ముఖ్య కారణమని అన్నారు. యువతను విద్యావంతులుగా చేయడం ద్వారా చెడు వ్యసనాల నుండి దురంగా చేస్తు సమాజంలో ప్రతి అంశా పైన అవగాహన కలిగి ప్రశ్నించే గొంతులుగా తయారవుతారని, అందుకోసం యువతను విద్య వైపు ప్రోత్సహించాలని అన్నారు, ఎన్నికలల్లో మద్యానికి డబ్బుకు లొంగకుండా పనిచేయాలని , ఇదే గ్రామం నుండి శ్రీకారం చుట్టాలని అన్నారు. యువకుల్లో చైతన్యం లేక ఐక్యత లేక డబ్బు ఉన్నవాల్ల రాజకీయాలు, వారసత్వ రాజకీయాలు కొనసాగుతున్నాయని, అందుకోసం యువత ఐక్యంగా ఉండి ప్రతి అంశం పైన చైతన్యవంతంగా పోరాడాలని కోరారు. యువత రాజకీయాలకు వస్తానే గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుందని సీసీ రోడ్ల నిర్మాణం, మురికి కాలువల నిర్మాణం మంచినీటి సౌకర్యం వంటి చేయచ్చని అన్నారు. మద్యం వైపు వెళ్లకుండా క్రీడల వైపు రావాలంటే భవిష్యత్తులో సంవత్సరంలో గ్రామంలో మెగా టోర్నమెంట్లు నిర్వహిస్తు యువతను ప్రోత్సహించాలని నిర్ణయించారు. రేపటి రోజుల్లో ప్రతి సమస్యపై ఇలాగే ఐక్యంగా ఉంటూ ముందుకు సాగుతూ పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు



అంబోజ వెంకటేష్, కచ్చకాయల మహేష్, ఎర్రవెల్లి నాగరాజు, మాసం సుమన్, దిలీప్ , జనార్దన్, దొబ్బల ప్రేమ్,కిరణ్ ,నరేష్,అరుణ్, కుంటెల్లి నాగరాజ్, కోరవేణి రంజిత్ , సొంపెట్టి నగరాజ్, చిలువేరి కిషన్,బుర్ర రవితేజ, పల్లి ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, కుడుకల మధు, ఉరడి ప్రశాంత్, వెంకటేష్ యాదవ్ , బొడ్డు మధు,ఆలువల అనిల్, కదాసు నర్సయ్య, తదితరులు పాల్గోన్నారు.

# కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.

- కనీస వేతనం 26,000/- గా నిర్ణయించి అమలు చేయాలి సీలింగ్ విధానాన్ని ఎత్తివేయాలి

- ఎం శ్రీనివాస్. ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** ఈరోజు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టీ యు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు. కార్యాలయం లో జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్. లు మాట్లాడుతూ... మన రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల్లో ప్రధానంగా సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, బసంత నగర్, గ్రామపంచాయతీ, మున్సిపల్, ప్రభుత్వ హాస్పిటల్ ఇతర ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులతో పాటు స్కీమ్ వర్కర్స్ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వేతనాలు ఉద్యోగ రెగ్యులరైజేషన్, ఉపాధి, ఉద్యోగ భద్రత, పని గంటల భారం, పని స్థలాల్లో రక్షణ. తదితర సమస్యలతో పాటు వీ డి ఏ. వర్తించే కార్మికులకు ఐదేళ్ల కు ఒకసారి, అది వర్తించనీ వారికి రెండేళ్లకోసారి వేతనాలు సవరించి అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందని. ఈ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. వేలాది పరిశ్రమలు అత్యంత ప్రమాదకర స్థితిలో నిర్వహించబడుతున్నాయని ఫ్యాక్టరీలలో నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికీ 40 వేల మంది కార్మికులు అత్యంత ప్రమాదకర స్థితిలోనూ మరో 5.వేల మంది తీవ్ర ప్రమాదకర స్థితిలో విధులు నిర్వహిస్తున్నారనీ అన్నారు. ఈ స్థితిలో వృత్తి పరమైన భద్రత, ఆరోగ్యం, వర్కింగ్ కండిషన్ కోడ్ ద్వారా ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ల ఇన్స్పెక్షన్ అధికారులను కుదించి లేబర్ ఫెసిలేటర్స్ గా మార్చింది. ఈ చర్య కార్మిక వర్గం రక్షణ, హక్కులకు నష్టకరమైందని అన్నారు. లేబర్ కోడులను ఆధారం చేసుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పై పని భారం మోపడానికి 8. గంటల పని దినాన్ని 10. గంటలకు మార్చడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ఇది అంతర్జాతీయ కార్మిక సంస్థ పేర్కొన్న వారానికి 48. గంటల పని దినానికి విరుద్ధం నిజానికి పని వారమంటే ప్రస్తుతం ఉన్న "కనీస వేతనాల" (సెంట్రల్) రూల్స్ ప్రకారం వారానికి 48. గంటలు మాత్రమే పని చేయాలని అందువలన కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ ఎఫ్ టీ యు)తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్. 7న సుందరయ్య విజ్ఞాన




కేంద్రం హైదరాబాదులో రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తుందని ఈ సదస్సులో వేలాదిగా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క సదస్సుకు ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ అధ్యక్షత వహించగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, జిల్లా నాయకులు చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం, పి స్వామి, కొండ్ర మొగిలి, ఎం దుర్గయ్య, టీ రాయమల్లు,ఎడ్ల రవికుమార్, ఎం కొమరయ్య,బి కొమరయ్య, రమేష్, పెరుక వెంకటస్వామి, ఓదెలు, పద్మ, రాజేశ్వరి, రాయమల్లమ్మ, బానమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## 33 డివిజన్ లో పలు వివిధ గణనాధులను దర్శించుకుని అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్

- 33వ డివిజన్ లో ప్రజల అందరి పైన గణపతి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్పూర్తిగా ఆకాంక్షించిన డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని:** ఈరోజు జరిగిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ పరిధి లో స్థానిక 33వ డివిజన్ లో పలు కాలనీలోని గణనాధులను దర్శించుకుని అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు పాల్గొనడం జరిగింది... ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ గారు మాట్లాడుతూ:- ఆదేశాల మేరకు డివిజన్ లోని పలు కాలనీలలో 1)హెూం యూత్,2) లోక నాయక్ 3) బాల గణపతి యూత్ 4) వారాహి యూత్ 5) ఉషోదయ మిత్రమండలి 6) బాలగణపతి మిత్ర మండలి 7) గణేష్ యూత్ సేవ సమితి లోని గణనాధులను దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొని భక్తులకు



అన్న ప్రసాద (అన్నదానం) కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గణనాధులను వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ వెంట చెరుకు తిరుపతిరెడ్డి ఆకుల రవి,దొంత సతీష్, ఐలయ్య,బన్ను ,కార్తీక్, యువకులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

## నూతనంగా పదోన్నతి పొందిన మాదిగ ఉద్యోగులను జనగామ జిల్లా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది



**సామాన్యుడి అస్త్రం జనగామ:** నూతనంగా పదోన్నతి పొందిన మాదిగ ఉద్యోగులను జనగామ జిల్లా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వంశీ అతిథులుగా మంద రాజుగారు యాకారపు మురళి మరియు సన్మాన గ్రహీతలు గెజిటెడ్ హెచ్ఎం గా ఏం కనకయ్య ఏం వెంకటరమణ సంగీ రాములు మరియు అన్ని డిపార్ట్మెంట్లోని మాదిగ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది

## జై భారత్ గణేష్ మండల్ లో విఘ్నేశ్వరుడికి పూజలు.

నిర్వహించిన బూరుగుల గ్రామ మాజీ వార్డ్ సభ్యులు మాధవి మాచారం రాజు గౌడ్..



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** ఫరూఖ్ నగర్ మండల పరిధిలో బూర్గుల గ్రామంలోని జై భారత్ గణేష్ మండల్ లో ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుని దర్శించుకున మాజీ వార్డ్ సభ్యులు మాచారం రాజు మాధవి గౌడ్ పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి స్వామివారికి పులిహెూర, పాయసం నైవేద్యంగా సమర్పించారు.. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జై భారత్ గణేష్ మండల్ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## సమస్యల వాలయంలో కొందుర్గు గురుకుల పాఠశాల...

కొందుర్గు మండలంలోని బాలుర గురుకుల పాఠశాల కళాశాలను సందర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు..

విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది..

ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్..




**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** సమస్యల వలయంలో కొందరు గురుకుల పాఠశాల కొట్టుమిట్టాడుతుంది.. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నేలపై కూర్చుని విద్యను అభ్యసిస్తా ఉన్నారు. కనీసం విద్యార్థులకు బెంచీలు లేవు అలాగే టీచర్లకు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేనటువంటి పరిస్థితి అంతేకాకుండా అక్కడ ఏదైతే బిల్డింగ్ ఉందో ఆట స్థలం లేదు అక్కడున్నటువంటి బిల్డింగ్ పక్కనే గ్యాస్ గోదాము ఉన్నది దాని వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు.. అలాగే ఈ గురుకుల పాఠశాల ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తా ఉన్న ఇప్పటికి విద్యార్థులు నేలపై కూర్చొనే విద్యను అభ్యసిస్తా ఉన్నారు అలాగే విద్యార్థులు పడుకోవడానికి బెడ్స్ కూడా లేవు ఏదైతే వారు ఇంట్లో నుంచి సపాలు తెచ్చుకొని వాటి మీద పడుకున్నటువంటి పరిస్థితి మనం కొందుర్గు గురుకుల పాఠశాలలో చూడవచ్చు.....కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్కడున్నటువంటి గురుకుల హాస్టల్ను సందర్శించి విద్యార్థులకు ఉన్నటువంటి ఇబ్బందులు తెలుసుకొని వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఎస్ఎఫ్ఐ గా మేము ఆశిస్తూ ఉన్నాం. అలాగే అక్కడి నుంచి ఆ బిల్డింగును షిఫ్ట్ చేస్తామని అంటా ఉన్నారు కానీ అలా చేయడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని కాబట్టి అక్కడ ఉన్నటువంటి ఆ గ్యాస్ గోదామును మరియు విద్యార్థులకు సరిపడా బెంచీలు మరియు వాళ్ళు పడుకోవడానికి బిట్స్ అరేంజ్ చేసి అక్కడే పాఠశాల నడిపించాలని అటు నుంచి ఇక్కడికి మారవ వద్దని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తా ఉన్నాం. లేనిపక్షంలో ఒకవేళ ఆ స్కూల్ అక్కడ్నుంచి వేరే ప్రదేశానికి మారిస్తే కచ్చితంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి విద్యార్థులతో కలిసి పోరాటాలు చేయడానికి ఎస్ఎఫ్ఐ నాయకులు ఎప్పుడు ముందుంటారు అని హెచ్చరిస్తా ఉన్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కొందుర్గు మండల కార్యదర్శి ప్రవీణ్ మరియు షాద్నగర్ టౌన్ అధ్యక్షులు ఆదిల్ ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు....

## శ్రామిక గణేష్ మండల్ 27 వ వార్షికోత్సవం.

గణేష్ మండపం వద్ద అన్న దాన కార్యక్రమం

పాల్గొన్న ప్రముఖ పౌల్ట్రీ పారిశ్రామిక వేత్త పాతూరి వెంకటరావు, కార్మిక నేత పినపాక ప్రభాకర్, మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్.



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ 18 వ వార్డులోని భాగ్యనగర్ కాలనీ లో నెలకొల్పిన శ్రామిక గణేష్ మండల్ వద్ద ప్రత్యేక పూజలు చేసి ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ పారిశ్రామిక వేత్త పాతూరి వెంకటరావు, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్, ఫరూక్ నగర్ మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్ లు పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాద్ నగర్ పట్టణంలోనివసించే వివిధ ప్రైవేట్ పరిశ్రమల కార్మికులు అందరూ కలసి గత 27 సంవత్సరాలుగా శ్రామిక గణేష్ మండల్ పేరుతో వినాయక ఉత్సవాలు నిర్వహించటం చాలా గొప్ప విషయం అన్నారు. ఇది కార్మికుల ఐక్యతకు నాంది అని అన్నారు. కార్మిక కుటుంబాలు ఐక్యతతో స్నేహ భావంతో కలిసి మెలసి ఉండటం మంచి పరిణామం అని, వీరికి ఎల్లపుడూ ఆ గణపతి అండదండలు కుగుతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు వన్నాడ వెంకటేష్ గౌడ్ ,బీసీ నేత చంద్రశేహరప్ప, చందు, శ్రామిక గణేష్ మండల్ సబ్యులు లక్ష్మణ్ రావు, వేణుగోపాల నాయుడు, ఆనందరావు, దేములు, ఈశ్వర్ రావు రామ్మోహనరావు, అచ్యుత్ రావు, కరుణాకర్, అప్పన్న, ముత్తు, భోగేశ్వర్ రావు, రామకృష్ణ, వాసుదేవు, అప్పల నాయుడు, గౌరీ నాయుడు, జోగినాయుడు, పోలినాయుడు, అప్పారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు..

# డ్రాగన్, ఏనుగు కలిసి ఆడాలి

**న్యూఢిల్లీ:** షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తో ప్రధాని భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడుతూ.. భారత్-చైనా దేశాలు స్నేహంగా ఉండటం సరైన నిర్ణయమని అన్నారు. ప్రధాని మోదీని మరోసారి కలవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని జిన్‌పింగ్ చెప్పారు. గత ఏడాది కజన్‌లో ఇరువురి నేతల మధ్య జరిగిన భేటీని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు.. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులని అన్నారు. ఇరు దేశాల్లోని ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సంబంధాల పునరుద్ధరణ బాధ్యతను తాము భుజాన వేసుకున్నామని చెప్పారు. పొరుగు దేశాలుగా తమ మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఇరు దేశాల విజయాలకు దోహదపడే అంశాల్లో డ్రాగన్, ఏనుగు కలిసి రావడం సరైన ఎంపిక అన్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షికంగా స్థిర, దృఢమైన సంబంధాలు దీర్ఘకాలం కొనసాగేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రపంచంలో శాంతి, శ్రేయస్సు కోసం భారత్-చైనాలు బాధ్యత తీసుకోవాలని జిన్‌పింగ్ పిలుపునిచ్చారు.

### నేరుగా విమానాలు నుంచి వాణిజ్యం వరకూ.. బలపడుతున్న భారత్-చైనా బంధం

శాశ్వత శత్రువులు-శాశ్వత మిత్రులు అంటూ ఎవరూ ఉండరు, దీర్ఘకాలిక ప్రయోజనాలే ఉంటాయి, భారతదేశానికి ఎవరూ శత్రువు కాదు.. అంటూ ప్రధాని మోదీ చైనా పర్యటన ఉద్దేశాన్ని భారత్ ముందుగానే స్పష్టం చేసింది. షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సు కోసం చైనాలో పర్యటిస్తున్న మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య సంబంధాలపై ఉభయులూ చర్చించారు. భారత్-చైనా స్నేహంగా ఉండటం సరైన నిర్ణయమని, ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమని, ఇరుదేశాల ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సంబంధాల పునరుద్ధరణ బాధ్యత తాము తీసుకున్నామని జిన్‌పింగ్ చెప్పారు. పొరుగుదేశాలు మధ్య స్నేహపూర్వక సంబంధాలను ఆకాంక్షించారు. డ్రాగ్రెన్, ఏనుగు కలిసి రావడం సరైన ఎంపిక అన్నారు. మోదీ సైతం చైనాతో సానుకూల సంబంధాలకు భారత్ కట్టుబడి ఉందని ప్రకటించారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో నిలకడైన పురోగతి సాధిస్తుండటాన్ని అగ్రనేతలు ఇరువురూ స్వాగతించారు. భారత్‌పై భారీ సుంకాలతో అమెరికా



అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడుతున్న నేపథ్యంలో చైనా-భారత్ మధ్య సంబంధాలు సానుకూల దిశలో సాగుతుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తి చూపుతున్నాయి.

### మోదీ-జిన్‌పింగ్ సమావేశంలో ముఖ్యాంశాలు

-బ్రిక్స్ సదస్సు కోసం పది నెలల క్రితం తాము సమావేశమైన అనంతరం ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో నిలకడైన పురోగతి సాధించడాన్ని ప్రధాని మోదీ, అధ్యక్షుడు జిన్‌పింగ్ స్వాగతించారు. తాము భాగస్వాములమని, శత్రువులం కాదని, తమ మధ్య విభేదాలు గొడవులుగా మారకూడదని అభిలషించారు.

-ఇరు దేశాల మధ్య సయోధ్యను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు రెండు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు పునఃప్రారంభం కానున్నట్టు మోదీ ప్రకటించారు. అయితే నిర్దిష్టమైన తేదీని వెల్లడించలేదు. కోవిడ్ మహమ్మారి నేపథ్యంలో ఈ విమాన సర్వీసులను రద్దు చేశారు. దీంతో ప్రయాణికులు హాంకాంగ్, సింగపూర్ మీదుగా రాకపోకలు సాగించారు.

-కైలాశ్ మానససరోవర్ యాత్ర తిరిగి ప్రారంభం కావడాన్ని, టూరిస్ట్ వీసాల అంశాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. మౌంట్ కైలాశ్, మానసరోవర్ యాత్రను ఈ ఏడాది ప్రారంభంలో ఇండియా-చైనా తిరిగి ప్రారంభించాయి. గత నెలలో చైనా పౌరులకు టూరిస్టు వీసాల జారీని భారత్ ప్రారంభించింది. 2020లోనే కరోనా మహమ్మారి సమయంలోనే టూరిస్టు వీసాల జారీని ఇరుదేశాలు నిలిపివేశాయి.

-వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని, సంబంధాలను మూడో దేశం కోణం నుంచి ఇరుదేశాలు చూడరాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఫెయిర్ ట్రేడ్, ద్వైపాక్షిక, ప్రాంతీయ, గ్లోబల్ అంశాలు, టెర్రరిజం వంటి సవాళ్లపై కామన్ గ్రౌండ్‌ను విస్తరించుకోవాల్సిన అవసరం ఉందని సంయుక్త ప్రకటనలో ఉభయనేతలు నిశ్చితాభిప్రాయం వ్యక్తం చేశారు.

-2020 గల్వాన్ ఘర్షణల అనంతరం ఇరు దేశాల సంబంధాలు క్షీణించాయి. కానీ ఉభయులూ విభేదాలు వీడి గత ఏడాది రష్యాలోని కజాన్‌లో సమావేశం కావడంతో సయోధ్యకు మార్గం సుగమమైంది. సైనిక బలగాల ఉపసంహరణతో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సుస్థిరతలు నెలకొన్నాయని మోదీ, జిన్‌పింగ్ పేర్కొన్నారు.

-ఇండియా, చైనా మిత్రులుగా, మంచి ఇరుగుపొరుగుగా ఉండాల్సిన అవసరాన్ని జిన్‌పింగ్ నొక్కిచెప్పారు. గ్లోబల్ సౌత్‌లో రెండూ కీలక సభ్యులని, ఇరుదేశాల ప్రజల ప్రయోజనాల కోసం పరస్పరం కలిసి పనిచేయాల్సిన బాధ్యత తమ భుజస్కంధాలపై ఉందని అన్నారు.

-సరిహద్దు అంశాలను ఇరుదేశాల సంబంధాలకు ముడిపెట్టకుండా శాంతి, సుస్థిరత కోసం పాటుపడాలని జిన్‌పింగ్ అభిలషించారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృక్కోణం నుంచి చూడాలని, ద్వైపాక్షిక సంబంధాలు ఆరోగ్యకరంగా, సుస్థిర అభివృద్ధి దిశగా సాగాలని సూచించారు.

-చైనాతో సంబంధాలు మెరుగుపడటం అధిక జనాభా ఉన్న దేశాలుగా ఇరుదేశాలకు దోహదకారి అవుతుంది. చైనా కంపెనీల ఎదుగుదలకు అవకాశం ఇవ్వడం ద్వారా ఇండియన్ ఈవీ సెక్టార్‌కు ప్రయోజనం చేకూరుతుంది. భారతీయ మార్కెట్ల ద్వారా చైనా ఎకానమీ కూడా బలపడుతుంది. -సరిహద్దు వాణిజ్యాన్ని పునరుద్ధరించాలని ఈ నెల ప్రారంభంలో జరిగిన ఇరుదేశాల విదేశాంగ మంత్రుల స్థాయి సమావేశంలో అంగీకారం కుదిరింది. ప్రస్తుతం ఉన్న టారిఫ్ అనిశ్చితుల సమయంలో ఈ చర్య ఉభయులకు ప్రయోజనకారిగా ఉంటుందని భావిస్తున్నారు. అరుదైన ఖనిజాలు, ఎరువులు, టన్నెల్ బోరింగ్ మెషీన్ల వంటి అంశాల్లో భారత్ అవసరాలకు అనుగుణంగా సహకరించేందుకు చైనా హామీ ఇచ్చింది.

-ట్రంప్ సుంకాల బాదుడుతో భారత్-అమెరికా మధ్య సంబంధాలు ఇబ్బందుల్లో పడిన తరుణంలో మోదీ-జిన్‌పింగ్ మధ్య సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. బీజింగ్‌కు న్యూఢిల్లీ చేరువవుతుందడంతో అమెరిక విదేశాంగ విధానాన్ని ఇరుకున పెట్టే అవకాశాలున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రతిభా సేతు: 'మన్ కీ బాత్'లో 'యూపీఎస్‌సీ' పోర్టల్‌కు ప్రధాని కితాబు

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో ప్రసంగం 'మన్ కీ బాత్' 125వ ఎపిసోడ్‌లో యూపీఎస్‌సీ పోర్టల్ 'ప్రతిభా సేతు'ను ప్రశంసించారు, యూపీఎస్‌సీ అభ్యర్థులకు ఇది ఆశాదీపం అని అభివర్ణించారు. వేలాది మంది యూపీఎస్‌సీ అభ్యర్థులకు సహాయపడుతున్న 'ప్రతిభా సేతు' చొరవను ప్రతిభకు వారధిగా మోదీ పేర్కొన్నారు. యూపీఎస్‌సీ పరీక్షలలోని అన్ని దశలలో ఉత్తీర్ణులై, తుది మెరిట్ జాబితాలో చోటు దక్కించుకోలేకపోయిన అభ్యర్థులకు 'ప్రతిభా సేతు' తగిన వేదిక అని అన్నారు. ఈ పోర్టల్ యూపీఎస్‌సీలోని వివిధ పరీక్షల అన్ని దశలలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల డేటాను స్టోర్ చేస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల యజమాన్యాలు ప్రతిభా సేతు పోర్టల్‌లో రిజిస్ట్రర్ చేసుకోవచ్చు. అప్పుడు వారు అభ్యర్థుల డేటాబేస్‌ను యాక్సెస్ చేయడానికి అవకాశం ఉంటుంది.ఇది అభ్యర్థుల నియామకానికి ఉపయోగపడుతుంది.



# 'డేట్'కు పిలిచి.. రూ. 9 లక్షల బిల్లు ఎగ్గొట్టి..

**హాంకాంగ్:** హాంకాంగ్‌లో విచిత్ర ఉదంతం వెలుగు చూసింది. రూ. 9 లక్షల డిన్నర్ బిల్లుతో పాటు'డేట్'ను కూడా అక్కడే వదిలి వెళ్లిన హాంకాంగ్ 'లాయర్'ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హాంకాంగ్‌లో న్యాయవాదిగా చలామణీ అవుతూ, లగ్జరీ డిన్నర్‌కు భారీగా ఆర్డర్ ఇచ్చి, ఆ మొత్తాన్ని ఎగ్గొట్టడమే కాకుండా, డేట్‌ను కూడా అక్కడే వదిలి వెళ్లిన 23 ఏళ్ల యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతనితో డేట్‌కు వచ్చిన యువతి అతని పేరు వాంగ్ అని మాత్రమే తెలుసని పోలీసులకు వివరించింది. తనను ఒక విలాసవంతమైన రెస్టారెంట్‌లో వదిలివేసి, 80 వేల అమెరికన్ డాలర్లు (రూ.9 లక్షలు) చెల్లించకుండా వెళ్లిపోయాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఉదంతంలో పోలీసులు వాంగ్‌ను ట్సుంగ్ క్వాన్ ఓలో అదుపులోకి తీసుకున్నారు. ఘటన సమయంలో అతను ధరించినట్లు భావిస్తున్న దుస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. 'ది స్టాండర్డ్' తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు సెంట్రల్ డిస్ట్రిక్ట్ క్రైమ్ యూనిట్ దర్యాప్తులో ఉన్నాడు. సెంట్రల్‌లోని మాండరిన్ ఓరియంటల్ హెూటల్‌లో విందు కోసం ఒ?క యువతిని డేట్ కు వాంగ్ ఆహ్వానించాడు. ఆ సమయంలో వాంగ్ ఆమెకు తాను న్యాయవాదినని పరిచయం చేసుకున్నాడు. డిన్నర్ సమయంలో వారు అత్యంత ఖరీదైన షాంపైన్ బాటిల్‌ను ఆర్డర్ చేశారు. మొత్తం బిల్లు రూ. 9లక్షలకు పైగానే వచ్చింది.



అయితే, ఆ బిల్లు చెల్లించే సమయానికి 'న్యాయవాది' వాష్‌రూమ్‌కు వెళ్లాలని 'డేట్'కు చెప్పి, అక్కడి నుంచి అదృశ్యమయ్యాడు. ఆమె ఫోనులో అతన్ని సంప్రదించేందుకు ప్రయత్నించినా, ఫలితం లేకపోయింది. దీంతో ఆమె ఈ విషయాన్ని పోలీసులకు తెలిపింది. తరువాత ఆమె స్నేహితుల సహాయం కోరగా, వారు డిన్నర్ బిల్లు చెల్లించారు. 'డేట్' బాధితురాలి ఫిర్యాదు దరిమిలా పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, విచారిస్తున్నారు.

# భారత్‌ను టార్గెట్ చేయండి.. యూరప్ దేశాలను కోరిన అమెరికా!

రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని బూచిగా చూపి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై భారీగా సుంకాల భారాన్ని మోపారు. ప్రస్తుతం భారత దిగుమతులపై అమెరికాలో 50 శాతం టారిఫ్‌లు అమలులో ఉన్నాయి. ఈ క్రమంలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తమలాగే భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని యూరప్ దేశాలను వైట్‌హౌస్ కోరినట్లు సమాచారం. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మాస్కో నుంచి చమురు కొనుగోలు చేయడం ఆపకపోతే అమెరికా మాదిరిగానే భారత్‌పై సుంకాలను పెంచాలని ట్రంప్ యంత్రాంగం యూరప్ దేశాలను కోరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఆంక్షలు విధించడంతోపాటు భారత్ నుంచి చమురు, గ్యాస్ కొనుగోలును నిలిపివేయాలని కోరినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే విషయంపై చర్చించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఇటీవల ట్రంప్ భేటీ అయ్యారు. యుద్ధం ముగించేందుకు అగ్రరాజ్యాధిపతి తీసుకుంటున్న చర్యలకు కొంత మంది యూరోపియన్ నాయకులు మద్దతు పలికినట్లు సమాచారం. అయితే భారత్‌కు వ్యతిరేకంగా ట్రంప్ తీసుకున్న కఠిన నిర్ణయాలపై యూరోపియన్ దేశాలు మౌనంగా ఉన్నాయి. సుంకాలు విధించడాన్ని సమర్థించలేదు. అలా అని తప్పుబట్టలేదు. ఈ క్రమంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని ట్రంప్ పరిపాలనాధికారులు కోరడం గమనించాల్సిన విషయం



## భారత్ లాంటి దేశాన్ని చిన్నచూపు చూస్తారా?'



భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ప్రస్తుతం చైనా పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఫుల్ స్టాప్ పడ్డ పలు ద్వైపాక్షిక ఒప్పందాల్లో భాగంగా మోదీ.. చైనాలో అడుగుపెట్టారు. ఎప్పట్నుంచో భారత్‌తో సంబంధాల కోసం ఎదురుచూస్తున్న చైనా కూడా మోదీ పర్యటనకు ఘన స్వాగతం పలికింది. ఇదిలా ఉంచితే, భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతూ సుంకాలను 50 శాతం పెంచేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై చైనాకు చెందిన అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకుడు ఎయిమర్ టాన్‌జెన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచ శాంతి కోసం పాటుపడుతున్నానని చెప్పుకుంటున్న ట్రంప్‌కు కనీసం బుర్ర ఉంటే భారత్‌పై ఆ విధంగా సుంకాలు విధించే వాడు కాదంటూ మండిపడ్డారు. ప్రపంచ మార్కెట్ పరంగా చూసినా, కార్మికుల పరంగా చూసినా భారత్ అతి పెద్దదని, అటువంటి దేశంపై ట్రంప్ విజ్ఞత లేకుండా వ్యవహరించి తప్పు చేశాడన్నారు . ట్రంప్ తన బెదిరింపులతో లొంగదీసుకోవాలనుకోవడం, అందులోనూ భారత్ లాంటి దేశంపై సుంకాలతో కాలు దువ్వడం వంటిది అమెరికాకే మంచిది కాదన్నారు. ప్రస్తుతం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్-మోదీల మధ్య జరుగుతున్న చర్చలతో మరో కొత్త శకం ఆరంభం కానుందన్నారు. 'అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. భారత్‌ను బలవంతంగా లొంగిపోయేలా చేయాలనుకున్నారు. రష్యా ఆయిల్ కొంటే సుంకాలు విధించడం ఏంటి?,. భారత్ లాంటి దేశాన్ని తక్కువ చేసి చూడటం సమంజసం కాదనేది నా అభిప్రాయం. తెలివైన వారు ఎవరూ కూడా ఇలా వ్యవహరించరు. ట్రంప్ చర్య సరైనది కాదు. భారత్‌కు బెదిరింపులకు ఎదురొడ్డి నిలబడే శక్తి ఉంది.. అవకాశం కూడా ఉంది' అని ఎయిమర్ టాన్‌జెన్ స్పష్టం చేశారు.


## 'వీధికుక్కల కేసుతో నేనిప్పుడు వరల్డ్ ఫేమస్'



**తిరువనంతపురం:** దేశ వ్యాప్తంగా చర్చాంశనీయమైన సుప్రీంకోర్టులో వీధి కుక్కల కేసు తనని వరల్డ్ ఫేమస్ చేసిందంటూ జస్టిస్ విక్రమ్ నాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు ప్రపంచవ్యాప్తంగా పౌర సమాజం తనకు శుభాకాంక్షలు చెప్పడం మరిచిపోలేని అనుభూతిని ఇచ్చిందని అన్నారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ (ఎన్ఎస్ఎల్ఏ) నిర్వహించిన సమావేశంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్న చిన్న పనులు కారణంగా నేను న్యాయవాద వర్గాల్లో ప్రసిద్ధి చెందాను. కానీ వీధికక్కల కేసు కారణంగా ఈ దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మొత్తం పౌర సమాజంలో నాకు గుర్తింపు ఇచ్చినందుకు వీధి కుక్కలకు కూడా నేను కృతజ్ఞుడను. ఈ కేసును నాకు అప్పగించినందుకు మా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గువాయ్‌కి నా కృతజ్ఞతలు. సుప్రీం తీర్పును సవరించడంతో జంతు ప్రేమికులతో పాటు శునకాల నుంచి కూడా తనకు శుభాకాంక్షలు, ఆశీస్సులు అందుతున్నట్లు సందేశాలు వచ్చాయన్నారు. వీధి కుక్కల దాడులు, రేబిస్ బారినపడి పలువురు మరణించిన ఘటనలపై మీడియాలో వచ్చిన కథనాలను సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ క్రమంలో.. ఢిల్లీ ఎన్సీఆర్ లో వీధి కుక్కలన్నింటినీ డాగ్ షెల్టర్స్ కి తరలించాలని జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఆగస్టు 11న తీర్పు ఇచ్చింది. ఇందుకు ఆరు నుంచి ఎనిమిది వారాల గడువును ఢిల్లీ ప్రభుత్వానికి విధించిన సుప్రీం కోర్టు.. అవి మళ్లీ జనావాసాల్లోకి వస్తే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించింది. అదే సమయంలో శునకాల తరలింపును గనుక అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవంటూ జంతు ప్రేమికులను హెచ్చరించిది కూడా. ఈ నేపథ్యంలో ఈ తీర్పు సమంజసం కాదంటూ జంతు ప్రేమికులు ఆందోళనకు దిగారు. కొందరు(వీళ్లలో రాజకీయ ఇతర రంగాల ప్రముఖులు) సోషల్ మీడియాలో అభ్యంతరాలు వ్యక్తం చేయగా.. మరికొందరు నేరుగా కోర్టును ఆశ్రయించారు. దీనితో ఆదేశాలను పునఃపరిశీలిస్తానని హామీ ఇచ్చిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్.. ఈ పిటిషన్‌ను ముగ్గురు జడ్జిలతో కూడిన విస్తృత ధర్మాసనానికి బదిలీ చేశారు. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం దీన్ని విచారించింది.రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించింది.

## పంజాబ్ వరదలు.. నాలుగు దశాబ్దాల తర్వాత అత్యంత తీవ్రమైన విపత్తు

**ఇంటర్నెట్ డెస్క్ :** పంజాబ్ రాష్ట్రం నాలుగు దశాబ్దాలలో ఎన్నడూ లేనంత అత్యంత తీవ్రమైన వరదలను ఎదుర్కొంటోంది. 1988 తర్వాత ఇంతటి అత్యంత భయానక విపత్తును పంజాబ్ ప్రజలు చూడలేదు. సట్లెజ్, బియాస్, రావి నదులు, ఇతర వాగులు, వంకలు ఉప్పొంగడంతో గురుదాస్‌పూర్, పఠాన్‌కోట్, అమృత్‌సర్, తరన్ తారన్, కపూర్తల, ఫిరోజ్‌పూర్, ఫాజిల్కా, హెూషియార్‌పూర్ జిల్లాలలో వందలాది గ్రామాలు మునిగిపోయాయి. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్‌లోని క్యాచ్‌మెంట్ ఏరియాలలో అధిక నీటి ప్రవాహం, భాక్రా, పాంగ్, రంజిత్ సాగర్ డ్యామ్‌ల నుండి నీటి విడుదల కారణంగా పంజాబ్ కు ఇంతటి స్థాయిలో వరదలు సంభవించాయి. ఫలితంగా దాదాపు 1,018 గ్రామాలు వరదల బారిన పడ్డాయి. వీటిలో గురుదాస్‌పూర్‌లో 323, కపూర్తలలో 115, అమృత్‌సర్‌లో 100 గ్రామాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వేలాది ఎకరాల పంట పొలాలు, ప్రధానంగా వరి పొలాలు నీట మునిగిపోయాయి. రైతులకు భారీ నష్టం వాటిల్లింది. వరదల కారణంగా 23 మంది మరణించినట్లు నివేదికలు చెబుతున్నాయి. పఠాన్‌కోట్‌లో 8, హెూషియార్‌పూర్‌లో 7 గురు వరదల కారణంగా మృతి చెందారు.



# చర్చను తప్పుదోవ పట్టించొద్దు

-మొదటిపేజీ తరువాయి

సమాచారంతో తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2015, మార్చి 13వ తేదీన కేంద్ర మంత్రి ఉమా భారతి.. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత ఉందని లేఖ రాశారని సీఎం తెలిపారు. 205 టీఎంసీల నీటి లభ్యత ఉందని ఆమె చెప్పినట్లు సభకు వెల్లడించారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్ట్ కట్టుకోవాలని అప్పటి కేంద్ర మంత్రి చెప్పారన్నారు. రికార్డులను తొక్కిపెట్టి ప్రాజెక్ట్ డిజైన్ మార్చారంటూ బీఆర్ఎస్ పై ముఖ్యమంత్రి రేవంత్ మండిపడ్డారు.

**హరీష్ రావు తప్పు చేశారని కమిషన్ చెప్పింది..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'హరీష్ రావు తప్పు చేశారని కాళేశ్వరం కమిషన్ చెప్పింది. వాస్తవాలు బయటపెట్టారు కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు. చర్చను తప్పుదోవ పట్టించొద్దు. మీరు ఏం విచారణ కోరుకుంటున్నారో చెప్పండి. ఈడీ, సీబీఐ, సిట్, సీఐడీ ఏది కావాలో చెప్పండి. రాష్ట్రాన్ని దోపిడీ చేసి మళ్లీ తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రాణహితలో నీళ్లు ఉన్నాయని ఉమాభారతి లేఖలో ఉంది.

నీళ్లు ఉన్నాయని చెప్పిన తర్వాత మళ్లీ ఎందుకు అడిగారు. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టుకు మహారాష్ట్ర అభ్యంతరం చెప్పలేదు. అప్పట్లో చర్చంతా ప్రాజెక్టు ఎత్తు గురించే జరిగింది. 148 మీటర్ల ఎత్తులో కట్టుకోవాలని మహారాష్ట్ర చెప్పింది. ప్రాజెక్టు లొకేషన్ ఎందుకు మార్చారో చెప్పండి. కేసీఆర్‌కు ధనాశ, దురాశ కలిగినట్లున్నాయి. రూ.లక్ష కోట్లు కొల్లగొట్టాలనే దురుద్దేశంతోనే కాళేశ్వరం నిర్మాణం జరిగింది. రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ నివేదికను కావాలనే తొక్కిపెట్టారు. అన్ని అంశాలపై చీఫ్ ఇంజినీర్ హరిరామ్ స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారని కమిషన్ నివేదిక చెప్పింది. ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారని కమిషన్ నివేదిక చెప్పింది. ఆంధ్రా పాలనలో అన్యాయం జరిగింది కాబట్టే తెలంగాణ తెచ్చుకున్నాం ఏనుగులను తినేవాళ్లు పోయారు.. పీనుగులను తినేవాళ్లు వచ్చారు. నిజాలు తెలుస్తాయనే నివేదికపై చర్చను అడ్డుకుంటున్నారు. మీరు చేసిన తప్పులు ఎంత దాచాలన్నా దాగవు. అర్ధరాత్రి 2 గంటల వరకైనా చర్చకు సిద్ధం' అని అన్నారు.

**సీబీఐ కావాలా..? సీబీసీఐడీ కావాలా..?**

**ఏ విచారణ కావాలో తేల్చుకోండి**

అసంపూర్తి సమాచారంతో హరీష్ రావు తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టించాలని ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం (ఆగస్టు 31) కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై తెలంగాణ అసెంబ్లీలో లఘుచర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. ప్రాణహిత చేవెళ్లలో నీరు అందుబాటులో ఉంది. హైడ్రాలజీ అనుమతులు ఇస్తున్నామని ఆనాటి కేంద్ర మంత్రి ఉమా భారతి అక్టోబర్ 24, 2014 న స్పష్టంగా చెప్పారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. 205 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని లెటర్ రాస్తే.. హరీష్ రావు మళ్లీ పరిశీలించాలని మళ్లీ లేఖ రాశారన్నారు. బీఆర్ఎస్ నేతల తప్పుడు విధానాలతో మళ్లీ పరిశీలించాలని లేఖ రాశారని సీఎం తెలిపారు. ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచి సర్టిఫికెట్ తీసుకున్నాక మళ్లీ పరిశీలించాలని ఎవరైనా అడుగుతారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

2009 లో కూడా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నీరు అందుబాటులో ఉందని అనుమతి నిచ్చిందన్నారు. ఈ రికార్డులను కావాలనే ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తొక్కిపెట్టింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టులో వాస్తవాలని బయటపెట్టారనే వారిపై విషం చిమ్ముతున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు. హరీష్ రావు తప్పు చేశారని నివేదికలోని పేజీ నెంబర్ 98 లో స్పష్టంగా పొందుపరిచారని ముఖ్యమంత్రి వివరించారు. సీబీఐ కావాలా, సీబీ సీఐడీ కావాలా ఏ విచారణ కావాలో చెప్పకుండా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అసంపూర్తి సమాచారంతో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన హరీష్ రావు వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి కోరారు.

హరీష్ రావు చెప్పిన అబద్దాన్ని మళ్లీ మళ్లీ చెబుతున్నారని, ఆనాడు మంత్రిగా ఉన్న హరీష్ రావు ఈనాటికీ మంత్రిగా ఉన్నట్టుగానే భావిస్తున్నారన్నారు. నీరు అందుబాటులో ఉందని చెప్పినా మళ్లీ పరిశీలించాలని లేఖ రాయాల్సిన అవసరం ఏమొచ్చిందని ముఖ్యమంత్రి నిలదీశారు. ప్రాజెక్టు నిర్మించుకుంటామని వాదించకుండా.. పేరు మార్చి ఊరు మార్చి దోపిడీకి పాల్పడ్డారని సీఎం రేవంత్ ఆరోపించారు. 2014 లో నీరు అందుబాటులో ఉందని చెప్పిన విషయం దాచి 13 మార్చి 2015 న ఉమా భారతి లేఖను పట్టుకుని హరీష్ కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. విద్యాసాగర్ రావు బతికి ఉంటే వీళ్ల అబద్ధాలు వినలేక అదే కాళేశ్వరంలో దూకి ఆత్మహత్య చేసుకునేవారన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టొద్దని ఎప్పుడూ చెప్పలేదని ముఖ్యమంత్రి అన్నారు. ఎత్తు తగ్గించుకోవాలని మాత్రమే వాళ్లు సూచించారు. నిజాం కంటే ధనవంతుడు కావాలన్న దుర్బుద్ధితో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ చేశారని ఆరోపించారు. మేడిగడ్డ దగ్గర కట్టాలని కేసీఆర్, హరీష్ ముందే నిర్ణయించుకున్నాక రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీని నియమించారని సీఎం అన్నారు. రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక వారికి అనుకూలంగా లేదని ఆ నివేదికను తొక్కిపెట్టి వాళ్లు అనుకున్న చోట ప్రాజెక్టు కట్టారని ఆరోపించారు. వీళ్ల ఉద్దేశమే తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు తరలించడం.. వీళ్ల ప్రణాళికలకు ఆదిలోనే రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ అడ్డు చెబితే ఆ నివేదికను కనిపించకుండా మాయం చేశారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందనే తెలంగాణ తెచ్చుకున్నామన్న సీఎం రేవంత్.. ఏనుగులను తినేవాళ్లు పోయారనుకుంటే పీనుగులను తినేవాళ్లు వచ్చారన్నారు. ఇప్పటికీ హరీష్ రావు మొండి వాదనకు దిగుతున్నారు. రిటైర్డ్ ఇంజనీర్స్ కమిటీ నివేదికను పట్టించుకోకుండా దురుద్దేశ పూర్వకంగా రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టారని ఘోష్ కమిషన్ నివేదికలో పేజీ నెంబర్ 63 లో స్పష్టంగా చెప్పారన్నారు. నిపుణుల కమిటీ విచారణలో తన మామ, బావమరిది చేశారని హరీష్ రావు తన నిస్సహాయతను ఒప్పుకున్నారని 65వ పేజీలో స్పష్టంగా ఉంది. అందుకే నివేదికపై చర్చ జరగకుండా హరీష్ రావు ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా ఏ విధమైన విచారణ చేపట్టాలో హరీష్ రావు చెప్పాలని ముఖ్యమంత్రి కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానిది అంతా పొలిటికల్ డ్రామా

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్ని రోజులైనా చర్చిద్దామని కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలకు నిజాలు తెలియాలని చెప్పుకొచ్చారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై లఘుచర్చను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం హరీష్‌రావు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రతి కౌంటర్ ఇచ్చారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ప్రతి అక్షరానికి సమాధానం ఇస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది అంతా పొలిటికల్ డ్రామా అని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వం నడుపుతున్నారా..?, సర్కస్ కంపెనీ నడుపుతు న్నారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు హరీష్‌రావు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ నేతలు యత్నిస్తున్నారని ఫైర్ అయ్యారు. పీసీ ఘోష్ కమిషన్ విచారణ నిష్పాక్షికంగా జరిగిందా..? అని



ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమపై రాజకీయ కక్ష సాధిస్తోందని ఆరోపించారు. చట్టాన్ని తుంగలో తొక్కి ఏకపక్షంగా కమిషన్ నివేదిక ఇచ్చిందని విమర్శించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక చట్టం ముందు నిలబడదని చెప్పుకొచ్చారు. కమిషన్ రిపోర్టుపై రూల్స్ పాటించనందునే తాము హైకోర్టుకు వెళ్లామని తెలిపారు. హై కోర్టులో వాదనలు ఉన్నాయని తెలిసి కూడా ఆదరాబాదరాగా రేవంత్ ప్రభుత్వం అసెంబ్లీలో నివేదిక పెట్టిందని మండిపడ్డారు హరీష్‌రావు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆదివారం హడావుడిగా చర్చ అంటేనే.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్ర ఏంటో అర్థమైందని విమర్శించారు. కేసీఆర్‌కు, తనకు కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ 8బీ కింద నోటీసులు ఇవ్వలేదని పేర్కొన్నారు. 8బీ కింద నోటీసులు ఇవ్వకపోతే రిపోర్టు చెల్లదని సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేశారు. సభ్యులకు 8బీ, 8సీ కింద నోటీసులు ఇవ్వాలని చట్టంలో ఉందని ఉద్ఘాటించారు. గతంలో ఇలాంటి అంశాలపై ఇందిర, అద్వానీ కూడా కోర్టుకెళ్లారని హరీష్‌రావు పేర్కొన్నారు.

# టీఆర్ నెంబర్‌తో చలాన్లకు చెక్

**నిజామాబాద్ :** తెలంగాణలో ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే చలాన్లతో పాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది. వాహనం రోడ్డుపైకి వచ్చిన తర్వాత ఎప్పుడు, ఎక్కడి నుంచి ప్రమాదం ఎదురవుతుందో ఎవరూ ఊహించలేరు. మనం జాగ్రత్తగా నడిపినా.. ఎదుటి వ్యక్తి అజాగ్రత్తగా నడిపితే ప్రమాదం తప్పదు. ఇలాంటి సంఘటనల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టం జరుగుతుంది. అయినప్పటికీ కొంతమంది నిబంధనలు ఉల్లంఘించడమే కాకుండా, ట్రాఫిక్ చలాన్ల నుండి తప్పించుకోవడానికి నంబర్ ప్లేట్‌లను మార్చి మోసాలకు పాల్పడుతున్నారు. ఈ ట్రిక్స్ వాడటం చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా... పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు.తెలంగాణ రాష్ట్రంలో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలను పెంచారు. వాహనదారుడు మితిమీరిన వేగంతో వెళ్లడం, సిగ్నల్ జంపింగ్ వంటి తప్పిదాలకు పోలీసులు నేరుగా జరిమానాలు విధిస్తున్నారు. అయితే.. కొంతమంది వాహనదారులు ఈ చలాన్లను తప్పించుకోవడానికి వింత పద్ధతులు అవలంబిస్తున్నారు. వాహన నంబర్ ప్లేట్లను మార్చడం.. వాటిలో నుంచి ఒక అంకె తొలగించడం.. వాటి స్థానంలో రాజకీయ నినాదాలు లేదా నేతల పేర్లు రాయడం లాంటి పనులు చేస్తున్నారు. పట్టుబడినపుడు సమాధానం చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారు.ఇక మరికొందరు నంబర్ స్పష్టంగా కనిపించకుండా పేపర్ అంటించడం, మట్టి రాసేయడం, వెనక్కి తిరిగి కాళ్లు పెట్టడం లేదా చేతులు కప్పేయడం వంటి ప్రమాదకర చర్యలకు కూడా వెళ్తున్నారు. ఈ ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో వాహనం ఒక్కసారిగా బ్యాలెన్స్ తప్పి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒక నంబర్‌లో సగ భాగం మాత్రమే కనిపించేలా దాచేస్తే పోలీసులు వెతికినా యజమాని ఎవరో కనుక్కోలేని స్థితి వస్తోంది. ఇలాంటి పనులకు పాల్పడుతూ చాలా మంది ట్రాఫిక్ చలాన్ల నుంచి తప్పించుకుంటున్నారు.కొత్త వాహనం కొన్నప్పుడు మొదట తాత్కాలిక టీఆర్ నంబర్ వస్తుంది. నెలలో శాశ్వత రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. కానీ కొందరు



ఏళ్ల తరబడి టీఆర్ నంబర్‌తోనే వాడుతున్నారు. ఈ టీఆర్ నంబర్ ద్వారా అయితే చలాన్లు విధించే అవకాశం ఉండదు అనే కారణంగా ఇలాంటి పనులు చేస్తున్నారు. అయితే ఇలాంటి వారిని పోలీసులు గుర్తించినప్పుడు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల బాన్సువాడలో పెద్ద మోసం బయటపడింది. హైదరాబాద్ నుంచి దొంగతనం చేసిన వాహనాలను తక్కువ ధరకు స్థానికులకు అమ్మేశారు.పత్రాలు లేకపోయినా చవకైన ధరకు వాహనం వస్తుందని నమ్మిన వారు మోసపోయారు. తనిఖీల్లో ఆ వాహనాలు పట్టుబడటంతో పోలీసులు అసలు కథ బయటపెట్టారు. అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ.. పత్రాలు సరిగా లేని వాహనాలు కొనకూడదని సూచించారు. బాన్సువాడ సీఐ అశోక్ మాట్లాడుతూ.. వాహనాల తనిఖీలు కఠినంగా కొనసాగుతున్నాయి.. నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు తప్పవు.. పత్రాలు లేకుంటే వాహనం స్వాధీనం చేసుకుంటాం.. నంబర్ తప్పు అయితే నేరుగా కేసు నమోదు చేస్తా అని స్పష్టం చేశారు. ఎక్కువగా ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉంటే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

## చర్యలన్నీ అప్పుడే..

-మొదటిపేజీ తరువాయి

సాయంత్రం చర్చ జరుగుతుంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టును హౌస్‌లో ఫ్లోర్ లీడర్లకు హార్డ్ కాపీ ఇచ్చాం. మెంబర్స్ అందరికీ సాఫ్ట్ కాపీనే ఇచ్చాం. సభలో సాయంత్రం చర్చ ఉంటుంది. ఎంత ఆలస్యం అయినా ఈ రోజు సభలో కాళేశ్వరంపై సంపూర్ణ చర్చ జరుగుతుంది. కేసీఆర్ తరఫున హరీష్ రావుకి కాపీ ఇచ్చాం. అన్ని పార్టీల అభిప్రాయాలు తెలుసుకుంటాం. కోర్టు విషయాలపై మాట్లాడను. సభలోనే అన్ని మాట్లాడతాం. చర్చ తర్వాతనే తదుపరి విచారణ ఏంటి దానిపై నిర్ణయం ఉంటుంది' అని చెప్పుకొచ్చారు.

## హైదరాబాద్ విమోచన దినోత్సవం ముందు ప్రధాని మోదీ సందేశం

-మొదటిపేజీ తరువాయి

వేచి ఉండాల్సి వచ్చిందో కూడా ప్రధానమంత్రి మోదీ వివరించారని తెలిపారు. ఈ క్రమంలో హైదరాబాద్ అవశ్యకత గురించి కూడా ప్రధాని మోదీ చెప్పారని అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ మాటలను గుర్తు చేశారని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' ద్వారా హైదరాబాద్ ప్రజలు చేసిన నిస్వార్థ త్యాగాలను గుర్తుచేశారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు!

-మొదటిపేజీ తరువాయి

ప్రచురించాలని, సెప్టెంబర్ 6 నుంచి 8వ తేదీ వరకు అభ్యంతరాలు, వినతులు స్వీకరించాలని సూచించింది. ఇక సెప్టెంబర్ 8వ తేదీన జిల్లా స్థాయిలో కలెక్టర్లు, మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని, సెప్టెంబర్ 9వ తేదీన అభ్యంతరాలు, వినతులు పరిష్కరించాలని కోరింది. ఇక సెప్టెంబర్ 10వ తేదీన తుది ఓటర్ల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాలు ముద్రించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలావుంటే ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. గడువు ముగిసినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది.

## సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్

**హైదరాబాద్ :** తెలంగాణలో రేషన్ డీలర్లు ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యారు. సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రంలో రేషన్ షాపులు బంద్ చేయనున్నట్లు ప్రకటించారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ డీలర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం తమ సమస్యపై స్పందించకపోతే సెప్టెంబర్ 4న అసెంబ్లీని ముట్టడిస్తామని డీలర్లు హెచ్చరించారు. ఐదు నెలలుగా కమిషన్ బకాయిలు చెల్లించలేదని తెలిపారు. మరి దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.తెలంగాణలోని రేషన్ డీలర్లు .. ప్రజలు, ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఒకేసారి మూడు నెలల రేషన్ పంపిణీ తర్వాత.. వచ్చే నెల అనగా సెప్టెంబర్ 1 నుంచి మళ్లీ రేషన్ పంపిణీ మొదలు కావాల్సి ఉంది. దీనికి మరో రెండు రోజులు సమయం మాత్రమే ఉండగా.. చివరి నిమిషంలో రేషన్ డీలర్లు ఊహించని షాకిచ్చారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేస్తామని తెలిపారు. ఈ మేరకు రేషన్ డీలర్లు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. అసలేం జరిగింది.. ఎందుకు రేషన్ డీలర్లు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారంటే.. పెండింగ్ బకాయిల విడుదల కోసం రేషన్ డీలర్లు పోరు బాట పట్టారు. దీనిలో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాలు బంద్ చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ బియ్యం పంపిణీ చేసేది లేదని తేల్చి చెప్పారు. బియ్యం పంపిణీ కమీషన్ బకాయిల విడుదల గురించి ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా లాభం లేకుండా పోతుందని.. ఈ సమస్య పరిష్కారం కోసమే తాము సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేయబోతున్నట్లు ప్రకటించారు.రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను తక్షణమే రిలీజ్ చేయాలని కోరుతూ.. గురువారం నాడు రేషన్ డీలర్లు.. రాష్ట్ర పౌరసరఫరాల భవన్ ఎదుట నిరసన తెలిపారు. ఈక్రమంలోనే సెప్టెంబర్ 1న రేషన్ దుకాణాల బంద్ గురించి వారు ప్రకటన చేశారు. అలానే వారి ఆందోళనకు సంబంధించిన కార్యాచరణను కూడా ఈ సందర్భంగా వెల్లడించారు. బకాయిల విడుదల విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే.. సెప్టెంబర్ 4వ తేదీన రేషన్ డీలర్లంతా అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలానే రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ.. ఇప్పటికే తాము అన్ని జిల్లాల కలెక్టర్లకు, సివిల్ సప్లై అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు.రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి.. ప్రభుత్వం రేషన్ డీలర్లకు సుమారు ఐదు నెలల కమీషన్ బకాయిలు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టింది. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి డీలర్లకు కమిషన్ బకాయిలను చెల్లించలేదు. అలానే జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారులందరికి ఒకేసారి 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన కమిషన్ కూడా చెల్లించలేదని డీలర్లు తెలిపారు. అంతకు ముందు రెండు నెలల కమీషన్ కూడా చెల్లించలేదన్నారు. దీనికి సంబంధించి నెలకు రూ.25 కోట్ల చొప్పున.. 5 నెలలకు కలిపి 125 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ పెండింగ్ బకాయిలను చెల్లిస్తేనే.. వచ్చే నెల రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. మరి ప్రభుత్వం వీరి డిమాండ్ మీద ఎలా స్పందిస్తుందో చూడాలి.

## కాళేశ్వరంపై సెటిల్‌మెంట్... రాకేశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి కేరళ పర్యటన మతలబు ఏంటి..? అని ప్రశ్నించారు. బుక్ రిలీజ్ కోసం రేవంత్‌రెడ్డి కేరళ వెళ్లారంటే నమ్మేలా లేదని నిలదీశారు. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నివేదికపై కీలక చర్చ జరుగుతున్నపుడు ఈ కేరళ టూర్ ఏంటని..? ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం చర్చ కేరళలో ఎందుకు..? అని నిలదీశారు. రేవంత్‌రెడ్డితో, కేసీఆర్ తన మనిషిని కేరళకు పంపించారనే అనుమానం కలుగుతోందని విమర్శించారు. ఇద్దరు కలిసి కేరళకు వెళ్లారా..? అక్కడే కాళేశ్వరంపై సెటిల్‌మెంట్ జరుగుతుందా..? అని ప్రశ్నించారు ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి.

కాళేశ్వరం స్కామ్ గుణపాఠం కావాలి..

ఆదివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో పైడి రాకేశ్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. తెలంగాణ రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చనున్న కాళేశ్వరంపై అసెంబ్లీలో ఇవాళ కీలక చర్చ జరుగుతోందని తెలిపారు. భవిష్యత్ తరాలకు కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్ గుణపాఠం కావాలని హెచ్చరించారు. అప్పట్లో స్వాతంత్ర్య సమరయోధుల కోసం అండమాన్ జైల్ కట్టారని.. ఇప్పటికీ దాని గుర్తులు, ఆనవాళ్లు ఉన్నాయని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంలో అవినీతి, అక్రమాలు చేసిన వారికోసం ప్రత్యేక జైలు కట్టించి అందులో ఉంచాలని ఎద్దేవా చేశారు ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి.

వారి గుండెల్లో భయం పుట్టాలి..

అప్పుడే రేవంత్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లు తెలంగాణ ప్రజలు భావిస్తారని పేర్కొన్నారు. ఆ ప్రత్యేక జైల్ చూసినప్పుడల్లా అవినీతి రాజకీయ నాయకుల గుండెల్లో భయం పుట్టాలని హెచ్చరించారు. కాళేశ్వరం మీద చర్చ పెట్టి ఇంత అత్యవసరంగా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు కేరళ వెళ్లినట్లని ప్రశ్నల వర్షం కురిపించారు. బహుశా కేసీఆర్ మీద ఎలాంటి చర్యలు తీసుకోకుండా ముందస్తు కోసం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ కేసీ వేణు గోపాల్.. రేవంత్ రెడ్డిని కేరళ పిలిచినట్లు ఉన్నారని విమర్శించారు ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి.

## నాకు అలాంటి ఉద్దేశం లేదు..!

## హీరోయిన్ అంజలికి క్షమాపణలు చెప్పిన హీరో పవన్ సింగ్..!



భోజ్‌పురి సూపర్ స్టార్ పవన్ సింగ్ ఎట్టకేలకు దిగివచ్చాడు. ఇటీవల లక్నోలో జరిగిన స్టేజ్ షోలో అసభ్యంగా హీరోయిన్ నడుమును తాకిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దాంతో పలువురు హీరో అనుచిత ప్రవర్తనపై సర్వత్రా మండిపడ్డారు. ఈ ఘటన జరిగిన రెండురోజుల తర్వాత పవన్ సింగ్ మౌనం వీడాడు. హీరోయిన్ అంజలి రాఘవన్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాడు. నటుడి అనుచిత ప్రవర్తనతో మనస్తాపానికి గురైన హీరోయిన్ అంజలి భోజ్‌పురి పరిశ్రమను వీడుతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా పోస్ట్‌లో పవన్ సింగ్ స్పందిస్తూ.. 'అంజలి జీ బిజీ షెడ్యూల్ కారణంగా నేను మీ లైవ్ చూడలేకపోయాను. ఈ విషయం నాకు తెలిసినప్పుడు నాకు చాలా బాధగా అనిపించింది. అందరం కళాకారులం కాబట్టి నాకు మీపై ఎలాంటి దురుద్దేశం లేదు. అయినప్పటికీ, నా ప్రవర్తతో మీరు బాధపడి ఉంటే దానికి నేను క్షమాపణలు కోరుతున్నాను' అని పేర్కొన్నారు. అయితే, హీరో పవన్ సింగ్ అంతకు ముందుకు ఓ పోస్ట్ చేశాడు. చేతులు ముడుచుకుని నిలబడి ఉన్న తన చిత్రాన్ని షేర్ చేశాడు. పోస్ట్‌తో పాటు 'ఏక్ కహానీ హై– జిస్ తన్ లగే సో తన్, కోయి నా జానే పీర్ పరాయీ' అని కాప్షన్ పెట్టాడు. లక్నోలో జరిగిన ఓ కార్యక్రమంలో 'సైయాన్ సేవా కరే' పాట ప్రమోషన్ సందర్భంగా ఈ సంఘటన జరిగింది. 'సైయా సేవా కరే' పాట రిలీజ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న అంజలి దగ్గరకు హీరో పవన్ సింగ్ వచ్చాడు. ఆమె అనుమతి లేకుండా ఆమె నడుమును తాకాడు. చీరపై ట్యాగ్ ఉందని, దాన్ని తీసేందుకు అలా చేశానని పవన్ చెప్పినట్లు వీడియోలో వినిపించింది. ఆ క్షణంలో అంజలి నవ్వినప్పటికీ, ఆమె ముఖంలో అసౌకర్యానికి గురైంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయితే, ఈ వ్యవహారంలో అంజలిని తప్పుపడుతూ పలువురు మీమ్స్ చేయడంతో మనస్తాపానికి గురైంది. బహిరంగంగా ఎవరో అనుమతి లేకుండా తాకితే దాన్ని ఎవరైనా ఆనందంగా స్వీకరిస్తారా? ఆ సమయంలో కొత్త చీర కావడంతో ట్యాగ్ ఉందేమోనని అనుకున్నాను. కానీ, ఆ తర్వాత ఏమీ లేదని తెలిసి కన్నీళ్లు ఆగలేదు. ఇదేందని నిలదీసేలోగానే పవన్ సింగ్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు' అంటూ చెప్పుకొచ్చింది. ఈ ఘటన తనపై తీవ్ర ప్రభావం చూపిందని, అందుకే భోజ్‌పురి సినిమా ఇండస్ట్రీని పూర్తిగా వదిలేయాలని నిర్ణయించుకున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఎవరి అనుమతి లేకుండా వారిని తాకడం ఎప్పటికీ సమంజసం కాదని.. ఇకపై తాను కుటుంబంతో కలిసి హర్యానాలోనే జీవిస్తానని చెప్పుకొచ్చింది. పలువురు అభిమానులు ఆమెకు మద్దతు ప్రకటించారు.




## ఉస్తాద్ భగత్ సింగ్ నుండి అదిరిపోయే పోస్టర్.. ఇక జాతర మొదలు

మొన్నటి వరకు రాజకీయాలతో బిజీ బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ తాను కమిటైన ప్రాజెక్ట్‌లకి బ్రేక్ వేశాడు. ఇటీవల ఒక్కొక్కటి పూర్తి చేస్తూ దూసుకుపోతున్నాడు. హరిహర వీరమల్లు చిత్రం కొద్ది రోజుల క్రితం విడుదల కాగా, ఈ మూవీ అభిమానులని కూడా ఏ మాత్రం అలరించలేకపోయింది. ఇక ఓజీ చిత్రం సెప్టెంబర్ 25న విడుదల కానుంది. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాల క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ఏ ప్రాజెక్ట్ ప్రకటించినా అది అభిమానులకే కాదు, టాలీవుడ్ మొత్తానికి ఉత్సాహాన్ని కలిగిస్తుందన్న విషయంలో సందేహం లేదు. ఇప్పుడు అదే స్థాయిలో హైప్ తెచ్చుకుంటున్న సినిమా "ఉస్తాద్ భగత్ సింగ్". ఈ చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఒకప్పుడు గబ్బర్ సింగ్ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చిన ఈ కాంబో మళ్లీ కలిసి వస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఫ్యాన్స్ అయితే ఈ సినిమాను ఒక పండుగలా భావిస్తున్నారు. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ఫ్యాన్స్ ముందుగానే పండుగను స్టార్ట్ చేశారు. కటౌట్లు, ఫ్లెక్సీలు, బ్లడ్ డొనేషన్లు, సోషల్ సర్వీస్ కార్యక్రమాలు మొదలైపోయాయి. ఈ వేడుకలో మేకర్స్ కూడా భాగమవుతూ, ఒకటి తర్వాత ఒకటి సర్ప్రైజ్ గిఫ్ట్ ఇస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ప్రీ–లుక్ పోస్టర్ ఈ జోష్‌కు మరింత బలాన్నిచ్చింది. ఈ పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ ఒక సాంగ్ షూట్ లుక్‌లో కనిపించగా, ఆయన వింటేజ్ మాస్ స్టైల్, ఎనర్జీ ఫ్యాన్స్‌ను ఫుల్ ఖుషీ చేసింది.

ఈ లుక్‌లోని కాస్ట్యూమ్, పవన్ బాడీ లాంగ్వేజ్ అంతా అభిమానుల్లో ఫుల్ జోష్ కలిగిస్తుంది. సోమవారం సాయంత్రం 4:45 గంటలకు మేకర్స్ "ఫుల్ మీల్స్" అంటూ హైప్ క్రియేట్ చేయడం చూస్తుంటే, ఈ మూవీ కూడా సూపర్ డూపర్ హిట్ కావడం ఖాయం అంటున్నారు. హరీష్ శంకర్ %–% పవన్ కలయిక అంటేనే ఫ్యాన్స్‌కు ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి. "గబ్బర్ సింగ్"లో ఆయన పవన్ మాస్ ఇమేజ్‌ని ఎలా వాడుకున్నారో అందరికీ గుర్తే. ఇప్పుడు మళ్లీ అదే డైరెక్టర్ చేతిలో పవన్ పడడంతో ఈ సినిమా ఫుల్ మాస్ ఎంటర్టైనర్గా వస్తుందన్న ఆశలు పెరిగిపోయాయి. సంగీతం దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ, ఆర్ట్ డైరెక్షన్, యాక్షన్ సీక్వెన్సుల విషయంలో మేకర్స్ భారీగా ఖర్చు చేస్తున్నారని సమాచారం. పవన్ కళ్యాణ్ స్టామినాకు తగ్గ రీతిలో గ్రాండ్ విజువల్స్ చూపించేందుకు అన్ని విభాగాలూ జాగ్రత్తలు తీసుకుంటున్నాయట. "ఉస్తాద్ భగత్ సింగ్" సినిమా పవన్ అభిమానుల కోసం ఒక ఫుల్ మాస్ ఫెస్టివల్‌గా మారుతోంది.

## దుబాయ్ బిజినెస్‌మెన్ ప్రేమలో ఈ యంగ్ బ్యూటీ!



టాలీవుడ్ బ్యూటీ నివేదా పేతురాజ్ రీసెంట్‌గా తన ప్రేమ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని, దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్త రజిత్ ఇబ్రాన్‌తో రిలేషన్‌లో ఉన్నానని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ ప్రకటనా అనంతరం సినీ ప్రముఖులు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అయితే నివేదా తాజాగా తన ప్రేమాయణంకి సంబంధించిన ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ఐదేళ్ల క్రితం దుబాయ్‌లో నిర్వహించిన ఓ రేసింగ్ ఈవెంట్‌లో రజిత్‌ను మొదటిసారి కలిశాను. మొదట మేము మంచి స్నేహితులుగా ప్రారంభించాము. ఆపై సమయం గడుస్తూ అభిప్రాయాలు కలవడం, మనసులు దగ్గర కావడంతో ప్రేమలో పడిపోయాము. మా రిలేషన్ గురించి చాలా తక్కువ మందికే తెలుసు. ఇండస్ట్రీలో కూడా ఈ విషయం ఎవరికీ తెలియదు. ఇప్పుడు అకస్మాత్తుగా ఈ విషయాన్ని బయటపెట్టడంతో నా మేనేజర్ కూడా షాక్ అయ్యాడు అని చెప్పింది. ఈ ఏడాది అక్టోబర్‌లో మేం ఎంగేజ్‌మెంట్ చేసుకోబోతున్నాం. పెళ్లి జనవరిలో ప్లాన్ చేస్తున్నాం. తుది తేదీ ఇంకా ఫిక్స్ కాలేదు కానీ, పెళ్లి పనులు మొదలుపెట్టేశాం. మా ఇరు కుటుంబాలు ప్రస్తుతం దుబాయ్‌లో ఉన్నాయి. మేము సింపుల్‌గా, కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య పెళ్లిని జరుపుకుంటాం అని నివేదా వివరించింది. మధురైలో జన్మించి పెరిగిన నివేదా, 'మెంటల్ మదిలో' సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో హీరోయిన్‌గా అడుగుపెట్టింది. అనంతరం 'చిత్రలహరి', 'బ్రోచేవారేవరురా', 'అల వైకుంఠపురములో', 'రెడ్', 'పాగల్', 'విరాటపర్వం', 'దాస్ కా ధమ్కీ' వంటి సినిమాల్లో నటించింది. సినిమాల పరంగా టాలెంట్ ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఆమె చేతిలో కొత్త ప్రాజెక్టులు లేనట్లు తెలుస్తోంది. కార్ రేసింగ్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లోనూ ఆమె ప్రత్యేక ఆసక్తి కలిగి ఉంది. ఇకపై ఆమె వ్యక్తిగత జీవితం కొత్త అధ్యాయానికి తెరలేవనుంది. పెళ్లి తర్వాత నివేదా సినిమాలు చేస్తుందా లేదా అనేది చూడాలి.



## వరుణ్ సందేశ్ 'కానిస్టేబుల్' మూవీ ట్రైలర్ రిలీజ్

వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా నటించిన సినిమా 'కానిస్టేబుల్'. ఆర్యన్ సుభాన్ దర్శకత్వం వహించగా బలగం జగదీష్ నిర్మించారు. థ్రిల్లర్ కథతో తీసిన ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో ఆదివారం జరిగింది. సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి ట్రైలర్ లాంచ్ చేశారు. ఇప్పటివరకు లవర్ బాయ్‌గా నాకు పేరుంది. సినిమాతో పాటు నా పాత్ర కూడా బాగా వచ్చిందని మూవీ టీం చెప్పడంతో చాలా సంతోషం అనిపించింది. తప్పకుండా మా అంచనాలని 'కానిస్టేబుల్' నిలబెడుతుందని అనుకుంటున్నానని వరుణ్ సందేశ్ చెప్పుకొచ్చాడు. మా అందరి కెరీర్ మలుపుతిప్పే చిత్రం ఇది అవుతుంది. వరుణ్ సందేశ్‌కి కూడా కమ్ బ్యాక్ ఇస్తుందని దర్శకుడు ఆర్యన్ సుభాన్ అన్నారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.